# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 14, అక్టోబర్ 2023 | 16 పేజీలు


## ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి



నిరంతరం అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి

2లో...

## హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల
# మాయాజాలం




వైద్యం కోసం ఆసుపత్రికి వెళ్లాక రోగులు ఇబ్బందులు


ఈ వ్యాధికి ఇన్సూరెన్స్ వర్తించదని ఆసుపత్రి వైద్యులు తిరస్కరణ

డబ్బులు పెట్టి వైద్యం చేయించుకుంటున్న రోగులు

కరువైన అధికారుల పర్యవేక్షణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మోసాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. జగిత్యాల జిల్లాలో జగిత్యాల, మెట్‌పల్లి, కోరుట్ల, రాయికల్, ధర్మపురి ఐదు మున్సిపాలిటీలు ఉన్నాయి. ఆయా ప్రాంతాల్లో ఎక్కువగా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల ఆఫీసులు ఏర్పాటు చేసుకొని ఏజెంట్లతో హెల్త్ ఇన్సూరెన్స్‌లు చేస్తూ ఉంటారు. కొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు మంచిగా సర్వీస్ ఇస్తున్నప్పటికీ మరికొన్ని ఇన్సూరెన్స్ కంపెనీలు సక్రమంగా సర్వీసు ఇవ్వడం లేదు.

2వ పేజీలో...



2 లో..

కొండగట్టు నుండి బస్సు యాత్ర ఏర్పాట్లను పరిశీలించిన పార్టీ శ్రేణులు

### 18న కొండగట్టు అంజన్న దర్శనానికి
## రాహుల్, ప్రియాంక రాక

**మల్యాల, ప్రభాత వార్త:** రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల వేడి రగులుతుంది. తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ ప్రచార పర్వానికి జాతీయ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ పర్యటనకు ముహూర్తం ఖరారైటనట్లు తెలిసింది. ఈనెల 18న రాహుల్‌తో పాటుగా ప్రియాంక గాంధీ సైతం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారం పాల్గొనేందుకు వస్తున్నట్లు ఇందుకు వేదికగా ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయానికి వచ్చి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అక్కడి నుండే పార్టీ ప్రచార కార్యక్రమానికి పచ్చ జెండా ఊపనున్నట్లు తెలిసింది.

### పొరపాట్లకు ఆస్కారం లేనివిధంగా
## ఎన్నికల విధులను నిర్వర్తించాలి

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి

**కరీంనగర్ ప్రభాతవార్త:** రానున్న అసెంబ్లీ ఎన్నికలు 2023లో ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేని విధంగా ఎన్నికల విధులను నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ బి.గోపి పేర్కొన్నారు.



2లో...

## పునాదుల్లోనే పగుళ్లు

గ్రామపంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత లోపం

రూ.50 లక్షల నిధులతో మోడల్ పంచాయతీ భవన నిర్మాణం

నాణ్యత ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్

ఇష్టారాజ్యంగా నిర్మాణం పనులు

పర్యవేక్షించని అధికారులు

16 లో..

### కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను
## కాపాడుకోవడం మీ చేతుల్లోనే ఉంది

60 రోజులు నా కోసం కష్టపడండి.. ఐదేళ్లు మీ కోసం కష్టపడతా

మంత్రి గంగుల కమలాకర్

**కరీంనగర్ ప్రభాతవార్త:** నన్ను నమ్మి మూడు సార్లు గెలిపించిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజల గొంతుకను అయ్యాయనని, మరోసారి ఆశీర్వదిస్తే మీలోనే ఉంటానని, మీతోనే ఉంటానని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు.



2లో...

# 18న కొండగట్టు అంజన్న దర్శనానికి రాహుల్, ప్రియాంక రాక





**మొదటి పేజి తురువాయి..**

ఈ మేరకు శుక్రవారం ఢిల్లీ ఏఐసిసి కార్యదర్శి సుశాంక మిస్టర్ తో పాటుగా రాష్ట్ర పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పర్సనల్ సెక్రటరీ ఉదయ్ తో పాటు సెక్యూరిటీ కొండగట్టుకు రావడంతో వారికి స్థానిక కాంగ్రెస్ శ్రేణులు అంజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈ సందర్భంగా రాహుల్, ప్రియాంక గాంధీ పర్యటన సందర్భంగా నాచుపల్లి జెఎన్‌టియు సమీపంలో గల హెలిప్యాడ్, రూట్ మ్యాప్ సర్వేను జరిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడానికి జాతీయ కాంగ్రెస్ పార్టీ పట్టుదలతో ఉందని, అందులో భాగంగానే తెలంగాణలో మొట్టమొదటిగా రాహుల్ గాంధీ పర్యటన లో కొండగట్టు అంజన్న ఆశీర్వాదం తీసుకుని అక్కడ నుండే ప్రచారానికి శ్రీకారం చూడతారని భావిస్తున్నారు. అయితే అంజన్న ను దర్శించుకున్న అనంతరం జగిత్యాల పట్టణంలో భారీ రోడ్‌షో బహిరంగ సభ ఉంటుందని తెలిసింది. కాగా రాహుల్ గాంధీ పర్యటన సందర్భంగా సాధారణ భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఈనెల 18 బుధవారం పర్యటన ఖరారు చేసినట్లు సమాచారం. కొండగట్టు పరిశీలనకు వచ్చిన వారితో చొప్పదండి నియోజకవర్గం ఇంచార్జీ మేడిపల్లి సత్యం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ కుమార్, మాజీ ఎంపిపి ఆదిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యం శంకర్, మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి, ఎస్‌సి సెల్ అధ్యక్షులు శనిగరపు తిరుపతి పాల్గొన్నారు.

# హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీల మాయాజాలం

**మొదటి పేజి తురువాయి..**

కొన్ని కంపెనీలు ఇన్సూరెన్స్ చేసుకునేటప్పుడు ఏజెంట్లు వచ్చి మీకు మీ పిల్లలు మీ ఫ్యామిలీకి అందరికీ ఇన్సూరెన్స్ చేస్తే మీకు ఎప్పుడైనా జబ్బు పడి హాస్పిటల్‌కు వెళ్తే మీకు హాస్పిటల్లో ఏ ఖర్చు లేకుండా మీకు సంవత్సరం పాటు వైద్యం అందుతుందని అనేక మాటలు చెప్పి ఆరోగ్య భీమా చేయించుకుంటున్నారు.అలా చెప్పాక అనేక మంది హెల్త్ ఇన్సూరెన్స్‌లు చేసుకుంటున్నారు.అలా చేసిన తర్వాత ఎప్పుడైనా వైద్యానికి హాస్పిటల్‌కు వెళితే హెల్త్ ఇన్సూరెన్స్ దారులు వైద్యం చేయించుకుంటే వైద్యంచేసి డిశ్చార్జ్ అయ్యే టప్పుడు వైద్యులు మీకు ఇన్సూరెన్స్ రాలేదు మీరు డబ్బులు కట్టి డిశ్చార్జ్ కావాలని చెపుతున్నారు.ఇన్సూరెన్స్ కంపెనీదారుల నుండి సమాధానాలు సక్రమంగా రావడం లేదని ఇన్సూరెన్స్‌దారులు పేర్కొంటున్నారు.మళ్లీ వాళ్ల ఎజెంట్ దగ్గరికి వెళ్లి విచారించగా మీకు ఇవి వర్తించవు మీరు ఆరోజు వద్దన్నారు అని చెప్పి మీకు ఇది క్లైమ్ రాదు అని చెప్పి తప్పించుకు తిరుగుతున్నారు.మధ్యతరగతి కుటుంబాల కోసం చేయూతను ఇవ్వాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైన ఉన్నది,ఎట్టి పరిస్థితుల్లో కూడా ఇన్సూరెన్స్ అనేది ఆరోగ్య భీమాకు అని చెప్పడం మాటల్లో ఉందిగాని చేతల్లో లేదని హెల్త్ ఇన్సూరెన్స్ చేసిన కార్డుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇన్సూరెన్స్ చేసుకుంటే రాయితీ ఉంటుంది అని చెప్పడం మూలంగా ఒక సెంటిమెంట్ పెట్టడంతో అనేక సంస్థలు చాలా ఏర్పడుతున్నాయి.వీటిని అరికట్టడానికి వారి యొక్క కుటుంబ సభ్యులకు ఆరోగ్యం మంచిగా లేనప్పుడు ప్రైవేట్ దవాఖానలో చూపించుకోవడం కూడా ప్రజలకు నమ్మకం లేకుండా పోతుంది.మొదట గవర్నమెంట్ యొక్క దవాఖానాల్లో వైద్యాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగించుకొని ఈ మోసం చేస్తున్నటువంటి ఇన్సూరెన్స్ కంపెనీలను నిబంధనల ప్రకారం నడుచుకోవాలని కోరుకుంటున్నారు.హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలు కొన్ని ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని అమాయక ప్రజలను మోసం చేస్తూ ఇన్సూరెన్స్ చేయించుకోని అవసరానికి ఆ హెల్ ఇన్సూరెన్స్ కార్డులు సక్రమంగా పనిచేయక ఆసుపత్రుల్లో మళ్లి డబ్బులు కట్టి ఇంటికి వస్తున్నారు.ఇలా అనేక మంది ఎంతో మోసపోతున్నామని బాధితులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి మోసాలు చేస్తున్న హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీలను గుర్తించి వాటిపై చర్యలు తీసుకోవాలని హెల్త్ ఇన్సూరెన్స్ బాధితులు కోరుతున్నారు.

# ఎన్నికల ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి

**మొదటి పేజి తురువాయి..**

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త: అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదల నేపథ్యంలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ఎన్నికల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి అన్నారు. శుక్రవారం సమీకృత కార్యాలయ సముదాయంలో గ్రౌండ్ ఫ్లోర్‌లో 24గంటలు పని చేసే జిల్లా ఫిర్యాదుల కేంద్రం,ఎంసిఎంసి మీడియా సెంటర్ కలెక్టర్ అనురాగ్ జయంతి జిల్లా అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్ ప్రారంభించారు. జిల్లాలో అసెంబ్లీ ఎన్నికలు నిష్పాక్షపాతంగా స్వేచ్ఛయిత ప్రశాంత వాతవరణంలో జరగడంలో ఫిర్యాదుల కేంద్రం,ఎంసిఎంసి మీడియా సెంటర్ కీలక పాత్ర అన్నారు. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభ పెడుతున్నట్లు ఫిర్యాదులు వచ్చిన మీడియాలో ఫేక్ న్యూస్ ప్రసారమైన ఓటర్లు ఏదైన సందేహాల నివృత్తికి సమాచారం కొసం సంప్రదించిన వెంటనే స్పందించాలని చెప్పారు. సివిజల్ ఫిర్యాదులను 100 నిమిషాలలో పరిష్కరించాలన్నారు. ఎక్కడైన మద్యం డబ్బులు పంపిణి చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తే వెంటనే క్షేత్ర స్థాయిలో ఫ్లయింగ్ స్క్వాడ్‌లను అప్రమత్తంగా చేయాలన్నారు. ప్రతి విభాగానికి వేరువేరుగా రికార్డులను నిర్వహించాలన్నారు.

**ఎన్నికల ప్రకటనలు, ప్రచారాలపై నిఘా పెట్టాలి...:** ఎన్నికలకు సంబంధించిన ప్రకటనలు,ప్రచారాలపై మీడియా సరిఫ్టికేషన్ అండ్ మానిటరింగ్ కమటి గట్టి నిఘా పెట్టాలని కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి అనురాగ్ జయంతి ఎంసిఎంసి బాధ్యులకు సూచించారు.ఎంసిఎంసి సభ్యులు నిరంతరం వివిధ వార్తాపత్రికలు,టెలివిజన్ ఇతర ప్రసారా మాద్యామాల ద్వారా ప్రసరమయ్యే చెల్లింపు వార్తాలు రాజకీయ ప్రకటనలను తనఖీ చేయడంతో పాటు ప్రసారాలు ప్రకటనలు వచ్చినట్లుయితే ఎప్పటికప్పుడు వాటికి సంబందించిన నివేదికలను రూపోందించి ఎన్నికల అధికారులకు పంపించాలని సూచించారు.ప్రకటనలకు సంబందించిన యంసియంసి అనుమతి పొందే విధంగా చూడాలన్నారు. ప్రకటనలకు అయ్యే ఖర్చులను పార్టీల ఖాతాలలో జమయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో అనంద్, డిపిఆర్‌వో మామిండ్ల దశరథం,జిల్లా కార్మిక అధికారి రఫీ, ఎస్సి కార్పొరేషన్ లిమిటేడ్ కార్యనిర్వాహక సంచాలకులు వినోద్,సిపివో శ్రీనివాస చారి ,రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.





## పొరపాట్లకు ఆస్కారం లేనివిధంగా

# ఎన్నికల విధులను నిర్వర్తించాలి

**మొదటి పేజి తురువాయి..**

శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నియోజకవర్గ స్థాయి మాస్టర్ ట్రైనర్‌ల శిక్షణ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ.. పోలింగ్ రోజున ఒక్కరు పొరపాటు చేసిన దాని ఫలితాన్ని జిల్లా మొత్తం బాధ్యత వహించాల్సి వస్తుందని, కాబట్టి ఎటువంటి పొరాపాట్లకు ఆస్కారం లేకుండా బాధ్యతయుతంగా వ్యవహరించాలని పేర్కొన్నారు. పోలింగ్ రోజున కేటాయించిన పోలింగ్ మెటీరియల్‌ను కేటాయించిన వాహనంలో మాత్రమే తీసుకువెళ్లాలని, ఎద్దైన కారణం చేత వాహనం చెడిపోతే వెంటనే పై అధికారుల దృష్టికి తీసుకువచ్చినట్లయితే వారు వెంటనే మరో వాహనాన్ని కేటాయిస్తారని, ఆ వాహనంలో మాత్రమే మెటిరియల్‌తో వెళ్లాల్సి వస్తుందని పేర్కొన్నారు. ఎటువంటి పరిస్థితులలో పోలింగ్ మెటీరియల్‌తో ప్రయాణిస్తున్న వాహనాన్ని ఆపడం గాని, వాహానాన్ని వదిలి వెళ్లడం వంటి చర్యలు చేపట్టరాదని తెలిపారు. ప్రతి ఒక్కరు ఎన్నికల విధి విదానాలను సూచించే పుస్తకాలను పవిత్రగ్రంథాలుగా భావించి పూర్తిగా చదవాలని తెలిపారు. ప్రిసైడింగ్ ఆఫీస్ బుక్, ఫామ్–7 ఏలను జాగ్రత్తగా నమోదు చేయాలని, పోలింగ్ సమయంలో ఏదైన ఈవిఎం, వివి పాట్, కంట్రోల్ యూనిట్‌లలో ఏదైన సాంకేతిక సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే ఆర్ఓ లేదా సెక్టోరల్ అధికారులకు వెంటనే తెలియజేసినట్లయితే వారు వెంటనే మరో యూనిట్‌ను కేటాయిస్తారని, దానిని పోలింగ్ ఎజెంట్ల సమక్షంలో నోటాతో కలుపుకొని అన్ని గుర్తులపై ఒక్కసారి మాత్రమే నొక్కేలా మాక్ పోల్ నిర్వహించాలని తెలిపారు. జడ్ ప్లస్ క్యాటగిరి ఉన్న అభ్యర్థులు పోలింగ్ బూత్‌లోకి వచ్చేటప్పుడు వారి వెంట సివిల్ డ్రెస్‌లో కనబడని విధంగా వెపన్ వెంట తీసుకురాగలిగే ఒక్క భద్రత సిబ్బందిని మాత్రమే లోనికి అనుమతించాలని సూచించారు. కార్యక్రమంలో చివర పోలింగ్ మెటిరియల్ వివి పాట్, కంట్రోల్ యూనిట్, బ్యాలెట్ యూనిట్‌లపై అవగాహన కల్పించారు. అవసరమైన వారి కొరకు కలెక్టరేట్‌లో శనివారం కూడా పోలింగ్ మెటీరియల్‌ను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. అనంతరం ఇంటిగ్రెటెడ్ కాల్ సెంటర్, కలెక్టరేట్ కార్యాలయం మొత్తం తిరిగి ఎన్నికల నియావళికి మెర పోస్టర్లు, బ్యానర్లు ఉన్నాయా అని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ ఆర్డిఓ కే.మహేశ్వర్, మార్కెటింగ్ అధికారి పద్మావతి, జిల్లా విద్యాధికారి జనార్ధన్‌రావు, సిపిఓ కొమరయ్య, జిల్లా ట్రేజరి ఉపసంచాలకులు నాగరాజు, కలెక్టరేట్ ఏఓ సుధాకర్, తహసిల్దార్‌లు తిరుమల్‌రావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను

# కాపాడుకోవడం మీ చేతుల్లోనే ఉంది

**మొదటి పేజి తురువాయి..**



కొత్తపల్లి మండలంలోని చింతకుంట గ్రామంలో యువకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి, కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్ పూర్‌లో చేరికల కార్యక్రమానికి మంత్రి గంగుల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలాలలోని యువకులు, ఇతర పార్టీల నాయకులు పెద్ద ఎత్తున మంత్రి సమక్షంలో పార్టీలో చేరారు. మంత్రి గంగుల కండువా కప్పి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 60 రోజులు నాకోసం కష్టపడితే 5 సంవత్సరాలు మీ కోసం కష్టపడతానని అన్నారు. కేసీఆర్ లేని తెలంగాణను ఊహించుకోలేమని, నా చేతులను బలోపేతం చేస్తే, నా రక్తం దారబోసి అయినా మీకు సేవ చేస్తానని స్పష్టం చేశారు. నాకు అభివృద్ధి తప్ప మరో ఆలోచన లేదని, మీ భవిష్యత్ బాధ్యత తనదేనని అన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాపాడుకోవడం మీ చేతుల్లోనే ఉందని, బీజేపీ, కాంగ్రెస్ నాయకుల రూపంలో మళ్ళీ ఆంధ్రా నాయకులు వస్తున్నారని, కేసీఆర్ ఓడిపోతే తెలంగాణను మళ్ళీ ఆంధ్రలో కలిపే ప్రయత్నం చేస్తారని ఆందోళన వ్యక్తం చేశారు. మన బిడ్డల భవిష్యత్ బాగుండాలంటే కేసీఆర్ చేతులను బలోపేతం చేయాలని అన్నారు. తమతోపాటు తమ కుటుంబ సభ్యులు రానున్న ఎన్నికల్లో మంత్రి గంగుల కమలాకర్‌కు మూకుమ్మడిగా ఓట్లు వేస్తామని తీర్మానం చేస్తూ ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డ వేణి మధు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, జడ్పీటీసీ పిట్టల కరుణ రవీందర్, ఎంపిపి పిల్లి శ్రీలత, మహేష్, రూరల్ ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యామ్ సుందర్ రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, నాయకులు సుంకిషాల సంపత్‌రావు, గంగాధర చందు తదితరులు పాల్గొన్నారు.



# భర్తను హత్య చేసిన భార్య లలిత రిమాండ్

**- ఆమెకు సహకరించిన నిందితులపై కూడా కేసు నమోదు**
**- దిండుతో నులిమి చంపి, పాముతో కాటేయించి దారుణం**
**- అరెస్ట్ చూపించిన డిసిపి వైభవ్ గైక్వాడ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



తాలి కట్టిన భర్త, దైవ సాక్షిగా వివాహమాడిన భర్తను దారుణంగా హత్య చేసిన ఒక కఠినమైన భార్య నిందితురాలును చాకచక్యంగా విచారణ జరిపి, నిందితులుగా తేల్చిన ఘటన గోదావరిఖని ప్రాంతంలో సంచలనం సృష్టించచింది. ఒక భార్య భర్తను ముగ్గురు పిల్లలను కన్న తరువాత ఎలాంటి మమకారం, ప్రేమ లేకుండా వ్యవహరించిన ఉధంతం నిజానికి మరువలేని విధంగా ఉంది. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని కొచ్చెర ప్రవీణ్‌ను అతని భార్య లలిత హత్యకు పాల్పడినట్లు పెద్దపల్లి జిల్లా డిసిపి వైభవ్ గైక్వాడ్ తెలిపారు. దాదాపు 15 సంవత్సరాల వైవాహిక జీవితంలో ఇటీవల కాలంలో ప్రవీణ్ ఒక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకోవడం, ఇక మద్యం సేవించి రాత్రులు ఆలస్యంగా రావడం, చిన్న చితక కలహాలు మొదలైనాయని ఈ కారణంగా లలిత తన భర్తను హత్యకు కుట్ర పన్నిందని, తన భర్త దగ్గర పని చేసే ఒక యువకునితో పరిచయం వీరి మధ్య స్నేహం ఏర్పడి హత్యకు పథకం రూపొందించినట్లు డిసిపి తెలిపారు. ఈ హత్యచే తనతో పరిచయమైన మచ్చ సురేష్ తన స్నేహితుడిని ఉపయోగించుకున్నారు. ఈ కేసులో కొచ్చెర లలిత, మచ్చ సురేష్, ఇందారపు సతీష్, నన్నపరాజు చంద్రశేఖర్, బీమ గణేష్, మాసు శ్రీనివాస్‌లు నిందితులుగా గుర్తించి వారిపై హత్య నేరం నమోదు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు డిసిపి తెలిపారు. హత్యకు ఉపయోగించిన వస్తువులను కూడా సీజ్ చేసి కోర్టుకు రిమాండ్ చేశారు. కాగా సహజ మరణంగా చిత్రీకరించి లలితపై ప్రవీణ్ తల్లి మరియమ్మ ఇచ్చిన ఫిర్యాదుతో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు చాకచక్యంగా వ్యవహరించి తన సిబ్బంది సహకారంతో కేవలం 24గంటలలో నిందితులను గుర్తించారని, ఆ తరువాత నిందితులందరినీ అదుపులోకి తీసుకున్నారని, చాకచక్యంగా కేసు దర్యాప్తు చేసిన సిఐ ప్రమోద్ రావును తనకు సహకరించిన సిబ్బందిని, ఇతర అధికారులను డిసిపి వైభవ్ గైక్వాడ్ అభినందించారు.

## కారు అభివృద్ధి చూసి ఓటేయ్యాలి

**- ఎంపిపి గంగం స్వరూప రాణి, జడ్‌పిటిసి గట్ట మీనయ్య**

రుద్రంగి, ప్రభాత వార్త:

బంగారు తెలంగాణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిఎం కేసీఆర్ తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి వేములవాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు ఓటు వేసి గెలిపించాలని ఎంపిపి గంగం స్వరూప రాణి, జడ్‌పిటిసి గట్ట మీనయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం రుద్రంగి మండల కేంద్రంలో నాయకులతో కలిసి వారు చల్మెడ లక్ష్మి నరసింహ రావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అనేక సంక్షేమ పథకాలు, అభి వృద్ధి పనులను ప్రజలకు వివ రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అబి .వృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు సేవ చేయడానికి చల్మెడ లక్ష్మి నరసింహ రావు మన ముందుకు వస్తున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సాధించాకా కేసీఆర్ టిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేసు కుని సబ్బండ వర్గాల అభి వృద్ధి కోసం సరికొత్త సంక్షేమ పథ ాకాలను రూపొందించి అమలు చేస్తున్నారన్నారు. అభివృద్ధికి నోచుకుని గ్రామాలు, తండాలు కేసీఆర్ కృషితో నేడు అభివృద్ధిలో ముందుకు సాగుతున్నాయన్నారు. చల్మెడకు అండగా ఉండి రానున్న రోజుల్లో భారీ మెజార్టీలో గెలిపిస్తామని గ్రామ ప్రజలు హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి



వైస్ చైర్మన్ కంటె రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జమీల భేగం, బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు దయ్యాల కమలాకర్, నాయకులు గంగం మహేష్, మంచె రాజేశం, కొమురె శంకర్, కేసిరెడ్డి నర్సారెడ్డి, మాడిశెట్టి ఆనందం, దాసరి గంగారాజం, నాగులపల్లి రవి, కాదాసు లక్ష్మణ్, బాబా, మంచె రమేష్, తలారి నర్సయ్య, నారాయణ, పోగుల నర్సయ్య, ఉప్పులూటి గణేష్, గడ్డం మహేందర్, చంద్రయ్య, పెద్దులు, గంగారెడ్డి, రాజేశం, మోహన్ లతో పాటు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీల్లో 4 లక్షల 50వేల పట్టివేత

మల్యాల, ప్రభాత వార్త:



అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కరీంనగర్ - జగిత్యాల ప్రధాన మార్గంలోని మల్యాల మండలం రాజారం వద్ద శుక్రవారం మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్ ఎస్ఐ తీగల అశోక్ ఆధ్వర్యంలో విస్తృతంగా పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎటువంటి ఆధారాలు తగిన పత్రాలు లేకుండా రూ. 4 లక్షల 50వేల రూపాయలు నగదును పోలీసులు పట్టుకుని సీజ్ చేశారు.

## వాహనాల తనిఖీల్లో 83 చీరల పట్టివేత

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న తరుణంలో పట్టణంలోని పాతబస్టాండ్‌లో నిర్వహించిన వాహనాల తనిఖీల్లో కారులో తరలిస్తున్న 83 చీరలను శుక్రవారం మెట్‌పల్లి ఎస్సై చిరంజీవి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. కాగా ఇట్టి చీరలకు ఎలాంటి సంబంధిత పత్రాలు చూపించకపోవడంతో అట్టి చీరలను ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్‌కు అప్పగించారు.

## గుంపుల చెక్ పోస్ట్ వద్ద 2 లక్షల 50వేల రూపాయలు

**- స్వాధీనం చేసుకున్న ఎస్ఐ ఎన్. శ్రీధర్**

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో మానేరు పరివాహక ప్రాంతం జిల్లా సరిహద్దు గుంపుల గ్రామం వద్ద చెక్ పోస్ట్ ఏర్పాటు చేయగా చెక్ పోస్ట్ వద్ద తనిఖీలలో భాగంగా తనిఖీలు నిర్వహిస్తుండగా జమ్మికుంట వైపు నుండి గోదావరిఖని వైపు వెళ్తున్న ఒక ఆటో ట్రాలీని ఆపి తనిఖీ చేయగా ఆటో ట్రాలీ డ్రైవర్ మొగిళి మల్లేష్ తండ్రి నర్సయ్య గ్రామం ధర్మరాజు పల్లె మండలం హుజురాబాద్ ఆటో ట్రాలీ డ్రైవర్ మల్లేశం వద్ద ఎలాంటి రసీదులు పత్రాలు లేనటువంటి ఎస్ఐ ఎన్. శ్రీధర్ పట్టుకుని ఫ్లేయింగ్ స్క్వాడ్ టీంకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాగజ్‌నగర్, ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ కాగజ్‌నగర్ టౌన్ ఏఈ కమలాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

# నేరాలు-దారుణాలు

## కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన దొడ్డ సంపత్ (42) అనే వ్యక్తి కడుపునొప్పి భరించలేక మద్యానికి బానిసై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... గత కొంత కాలంగా తీవ్రమైన కడుపు నొప్పితో భాధపడుతూ తాగుడుకు బానిసై ఆత్మహత్యకు పాల్పడినట్లు పేర్కొన్నారు. మృతుడి భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రమేష్ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కోరుట్ల (మేడిపల్లి), ప్రభాతవార్త



మేడిపల్లి మండల కేంద్రంలో లారీ గురువారం అర్ధరాత్రి బోల్తా పడిన ఘటనలో ఒకరు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన మహమ్మద్ జహంగీర్ (39)అనే వ్యక్తి గుజరాత్‌లోని భారీ అనే ప్రాంతం నుండి వైజాక్‌కు లారీలో కెమికల్ లోడ్‌తో వెళ్తున్నాడు. ఈ క్రమంలో మేడిపల్లి శివారులోని నేషనల్ హైవే 63పై అదుపు తప్పి లారీ బోల్తా పడగా, జహంగీర్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్యతో పాటూ 5గురు పిల్లలున్నారు. మృతుని బంధువు మహమ్మద్ సిరాజుల్ ఖాద్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వివరించారు

## హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు శిక్ష

**చందుర్తి ఎస్ఐ అశోక్**

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామానికి చెందిన లింగంపల్లి లింగయ్యను గొడ్డలితో నరికి చంపిన కేసులో ఇదే గ్రామానికి చెందిన లింగంపల్లి కిట్టు అలియాస్ వెంకటేష్‌కు జీవిత ఖైదు శిక్ష విధిస్తూ సిరిసిల్ల ప్రిన్సిపాల్ జిల్లా జడ్జి ప్రేమలత వుక్రవారం తీర్పునిచ్చినట్లు చందుర్తి ఎస్ఐ సిరిసిల్ల అశోక్ తెలిపారు. హత్య కేసులో కిట్టుకు జీవిత ఖైదుతోపాటు వెయ్యి రూపాయల జరిమానా, రాజయ్యకు మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. 2018వ సంవత్సరం మార్చి 2వ తేదీన చందుర్తి మండలం రామారావుపల్లి గ్రామంలో లింగంపల్లి లింగయ్యను గొడ్డలితో నరికి హత్య చేయగా, మృతుడి భార్య లింగంపల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు అప్పటి ఎస్ఐ మల్లేష్ గౌడ్ కేసు నమోదు చేయగా, అప్పటి చందుర్తి సిఐ విజయ్ కుమార్ కేసు విచారణ చేపట్టి నిందితులను అరెస్ట్ చేసి, ఛార్జి షీటు దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి అడిషనల్ పిపి నర్సింగ రావు బాధితుల తరుపున కేసు వాధించారు. సాక్షులను సకాలంలో కోర్టు నందు ప్రవేశ పెట్టిన చందుర్తి కోర్టు కానిస్టేబుల్ తిరుపతి, లతీఫ్, హెడ్ కానిస్టేబుల్ రంగ స్వామిలను ఎస్పీ అఖిల్ మహాజన్ అభినందించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారుడికి జైలు శిక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన చింతం స్వామికి మూడు రోజుల జైలు శిక్ష పడింది. ఈ మేరకు ఆయనను సెకండ్ అడిషనల్ మేజిస్ట్రేట్ గోదావరిఖని దుర్వ వెంకటేష్ ముందు శుక్రవారం హాజరు పరచగా, 2వ సారి మద్యం సేవించి వాహనం నడుపుతూ పట్టుబడినందుకు మూడు రోజుల జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు ఇచ్చారని రామగుండం ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.

# ఏనుగు గుర్తును ఇంటింటా ప్రచారం చేసిన బీఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష

**జూలపల్లి,ప్రభాతవార్త :**



ఇంటింటా ఎన్నికల ప్రచారం,ఈ మేరకు శుక్రవారం రోజున జూలపల్లి మండల కేంద్రములోని నేడు 54వ రోజు మన ఊరు మన ఉష కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఎస్పి పెద్దపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి దాసరి ఉష హాజరై ఇంటింటికి ఏనుగు గుర్తును పరిచయం చేస్తూ బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజేపి ప్రభుత్వాలు చేస్తున్న దోపిడీని ప్రజలకు వివరిస్తూ బిఎస్పి అధికారంలోకి వస్తే అందించే సంక్షేమ పథకాల గురించి ప్రజలకు తెలియజేశారు. అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీలు కేవలం పీడిత వివిధ పార్టీలే అన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి ప్రజలను మూడవసారి మోసం చేయడానికి,ప్రజాధనంతో సొంత వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవడంలో ఉన్న శ్రద్ధ పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలపై లేదన్నారు. కనీసం జూలపల్లి నుండి పెద్దపల్లి వరకు ఈ పది సంవత్సరాల పాలనలో రోడ్లు కూడా సరిగ్గా వేయలేని దుస్థితి బిఆర్ఎస్ పాలనలో చూస్తున్నమన్నారు. ఏ ఇంటిని తట్టిన బిఆర్ఎస్ పార్టీకి ఓటు ఏయ్యబోమని నిక్కచ్చిగా ప్రజలు చేప్పున్నారు అన్నారు. ఇకపోతే కాంగ్రెస్ పార్టీ చెప్పే హామీలన్నీ అధికార దాహం కోసమే చెప్తున్న హామీలే తప్ప చేసేదేమీ లేదన్నారు. పెద్దపల్లి నియోజకవర్గ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని ఈ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలతో ప్రజల జీవిత స్థితిగతులు ఏం మారలేదని ఈ సారి బహుజన్ సమాజ్ పార్టీని అవకాశం ఇస్తామని ప్రజలందరూ హామీ ఇస్తున్నట్లు ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి అసెంబ్లీ కోశాధికారి ఎండి రియాజ్,అసెంబ్లీ మహిళ కో కన్వీనర్ దేశబోయిన అఖిల,జూలపల్లి మండల అధ్యక్షులు సిపెల్లి కొమురయ్య, మండల ఉపాధ్యక్షులు కత్తెర్ల లక్ష్మణ్,మండల ప్రధాన కార్యదర్శి స్వామి, మండల కోశాధికారి చిన్న మల్లేశం, చన్నమనేని విద్యాసాగర్‌రావు,కట్ల రాజేశం, అమిరిశెట్టి రాజిరెడ్డి,గోలి శ్రీనివాస్,కోరికంటి రాజమల్లు, ఉమాపతి,మామిడాల చంద్రశేఖర్, ఇప్పలపల్లి చంద్రమౌళి,తదితరులు పాల్గొన్నారు.

# ముచ్చటగా మూడోసారి దాసరిని ఆశీర్వదించండి

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

వచ్చే ఎన్నికలలో పెద్దపల్లి ఎమ్మెల్యేగా ముచ్చటగా మూడోసారి ఆశీర్వదించాలని శుక్రవారం మండలంలోని గంగారం గ్రామపంచాయతీ ఉషన్నపల్లి గ్రామంలో గడపగడపకు టిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బలపరిచిన దాసరి మనోహర్‌రెడ్డి కారు గుర్తుకే ఓటు వేసి మన ప్రభుత్వం మళ్ళీ ఏర్పడితే ప్రజలకు మరిన్ని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అందుతాయి అని బిఆర్ఎస్ నాయకులు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూనెటి సంపత్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,సర్పంచ్ కొనుకటి మల్లారెడ్డి,ఎంపిటిసి కదురు మానస సతీష్, టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్,సింగిల్ విండో డైరెక్టర్ ముస్కు తిరుపతి,టిఆర్ఎస్ నాయకులు కూస సతీష్, ఎండి హుస్సేన్,ముస్కు మల్లారెడ్డి,ముస్కు అంజిరెడ్డి,



ముస్కు బుచ్చయ్యర, ముస్కు తిరు పతి,పెంతల ఐలయ్య, మేడిద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ మారే యోచనలో కొంతమంది సర్పంచులు అసంతృప్తిలే కారణమా

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

స్థానిక ప్రజాప్రతినిధులు నియంత పోకడలు అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహాకరించడం లేదని అసంతృప్తితో ఉన్న మండలంలోని ముగ్గురు సర్పంచులు టిఆర్ఎస్ పార్టీని వీడే యోచనలో ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు గృహలక్ష్మీ బీసీ బంధు లాంటి పథకాలలో సర్పంచుల ప్రమేయం లేకుండానే కొంతమంది ప్రజాప్రతినిధులు అధికారులతో కుమ్మక్కై లీడర్ల అనుచరులకు కట్టబెట్టడం పార్టీలో కొంతమంది ఒంటెద్దు పోకడలతో విసుగు చెందిన సర్పంచులు పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం జరుగుతుంది.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు గ్రామాల్లో అర్హులకు అందకపోవడం సర్పంచుల మాట చెల్లుబాటు కాకపోవడంతో అసంతృప్తితో ఉన్న సర్పంచులు తూతూ మంత్రంగా పార్టీ కార్యక్రమాలకు హాజరవుతున్న లోలోపల వేరు పార్టీలతో మంతనాలు సాగిస్తున్నారని గుసగుసలు వినబడుతున్నాయి. ఎన్నికలవేళ స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ మారితే గ్రామాల్లో టిఆర్ఎస్ పార్టీకి గండి పడే అవకాశాలు ఉన్నాయని చర్చ మండలంలో జోరుగా సాగుతుంది.

## రెసిడెన్షియల్ పాఠశాలలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు

**సారంగాపూర్, ప్రభాతవార్త :**

సారంగాపూర్ మండ లంలోని జామ్ గురుకుల సంక్షేమ పాఠశాలలో శుక్రవారం రోజున ఘనంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పా టు జరిగింది. పేరెంట్స్ కమిటి ఆర్థిక సహయంతో అంబేద్కర్ విగ్రహం ఏర్పా టు చేయడం జరిగింది. ఈ సందర్భంలో ప్రిన్సిపాల్ రామ కళ్యాణి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతీ ఒక్కరూ కృషిచేయాలని తెలిపారు. పిల్లలందరూ భవిష్యత్ తరాల్లో అంబేద్కర్ అడుగు జాడల్లో నడిచి మంచి స్థాయిలో ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు పిల్లి నాగయ్య, దేవిశంకర్, జామ్ రవి, పేరెంట్స్ కమిటి చైర్మెన్ ప్రభాకర్, వైస్ చైర్మెన్ రాముతదితరులు పాల్గొన్నారు.

## బీజేపీలో భారీగా యువకుల చేరిక

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా లక్ష్మణచాంద మండల కేంద్రానికి చెందిన భజరంగ్‌దళ్ యూత్ సభ్యులు బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి సమక్షంలో భారతీయ జనతాపార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ముత్యంరెడ్డి, శ్రీను, రాజేశ్వర్, దశగౌడ్, నర్సారెడ్డి, రాజుతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ ప్రతిభా ఉపకార వేతనాలకు 27 మంది మోడల్ విద్యార్థుల ఎంపిక

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలకు చెందిన 27 మంది విద్యార్థులు కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అందించే కేంద్ర ప్రభుత్వ ప్రతిభా ఉపకార వేతనాలకు (ఎంహెచ్ఆర్‌డి-సీఎస్ఎస్) ఎంపికైనట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సంవత్సరం ఇంటర్మీడియెట్ పూర్తి చేసిన విద్యార్థులలో 936 మార్కులకు పైగా సాధించిన 27 మంది మెరిట్ ఆధారంగా ఇంటర్ బోర్డు విడుదల చేసిన ప్రాథమిక జాబితాలో ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన వారిలో ఎంపీసీ గ్రూపు నుండి ఎ.యశశ్రీ(976 మార్కులు), ఎం.ప్రణతి, ఆర్.అనూష, పి.ఇందు, ముద్దం రమ, దాసరి సుష్మిత, బురుగు ప్రియాంక, జాగిరి పూజిత, బైపీసీ గ్రూప్ నుండి కె. సుప్రియ (975), పొట్టే పావని, జె.కృష్ణవేణి, ఎం.మైథిలి, కె. అంజలి, ప్రసన్న లక్ష్మి, బి.వర్ష,చౌహాన్ అంకిత, ఎన్. వంశీ. జి. హారిక, ముస్కాన్ బేగం, హుమేరా అఫ్రిన్, ఎన్.శ్రీషా, ఎంపిసి గ్రూప్ నుండి సామెర శిరీష (974), వేముల మానస, ఎ.ఆదర్స్, ఎన్. సమత, సీఈసీ గ్రూప్ నుండి ఈ నవిత (966), ఎన్.గౌతం ఉన్నారన్నారు. ఎంపికైన విద్యార్థులు డిగ్రీలో సంవత్సరానికి రూ. 10 వేల చొప్పున, పోస్ట్ గ్రాడ్యుయేషన్‌లో సంవత్సరానికి రూ. 20 వేల చొప్పన మొత్తం 70 వేలు ఉపకార వేతనం పొందడానికి అర్హత సాధించారన్నారు. ఈ సందర్బంగా భారీ సంఖ్యలో విద్యార్థులు ఎంపిక కావడం పై ప్రిన్సిపల్ హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగ అని జిల్లా ఇంటర్ విద్యాధికారి శంకర్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యాధికారి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి, సాంప్రదాయాలకు ప్రతీక అని, తెలంగాణ ప్రజలందరూ ఈ పండుగను ఘనంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. తెలంగాణ ఉద్యమంలో బతుకమ్మ ద్వారా తెలంగాణ ప్రజల కష్టాలను వివిధ పాటలు జలను చైతన్యం చేస్తాయని గుర్తు చేశారు. కళాశాల ప్రిన్సిపల్ రాందాస్ మాట్లాడుతూ అతిపెద్ద, ముఖ్యమైన పండుగ బతుకమ్మ అని, ఈ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## ఏవీబీపీ నగర కార్యదర్శిగా సునీల్

**కోరుట్ల, ప్రభాతవార్త**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కోరుట్ల పట్టణ కార్యదర్శి మాడవేని సునీల్‌ను రెండో సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాపాక సాయికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ కరీంనగర్ విభాగ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద విద్యార్థి సంఘం ఏబీవీపీయని, సమాజంలో అనేక విద్యారంగ సమస్యలతో పాటూ సామాజిక సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందన్నారు. గత 73సంవత్సరాలుగా ఏబీవీపీ దేశం కోసం, సమాజం కోసం పనిచేస్తుందని, జాతీయ సిద్ధాంత ముందుకు వెళ్లి విద్యార్థి సంస్థ ఏబీవీపీ అని ఇటువంటి సంస్థలో విద్యార్థులు చేరాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాసం వినయ్, అభిమన్యు, మనోజ్, సాగర్, ప్రణయ్, హర్షవర్ధన్, సూర్య, రాఘవేంద్ర, మాడవేని పవన్, కిరణ్, నగేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**కోరుట్ల, ప్రభాతవార్త**



కోరుట్ల నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. పట్టణంలోని జువ్వాడి భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను పంట చేతికొత్తే సమయంకు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు పంటను అప్పుల బాధతో దళారులకు అముకున్న తర్వాత కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. ఈ సమావేశంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు నయీం, ఎస్సీసెల్ అధ్యక్షుడు నరసయ్య, పట్టణ కార్యదర్శి భాజన్న, కిసాన్ సెల్ అధ్యక్షుడు శ్రీరాముల అమరేందర్, యూత్ పట్టణాధ్యక్షుడు ఎండి.రిజ్వాన్, ఉపాధ్యక్షులు బారీ, సలీం, ఇమ్రాన్, శ్రీనివాస్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిగా ఒమర్ హుస్సేన్ బాధ్యత స్వీకరణ

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పంచాయతీ అధికారిగా ఒమర్ హుస్సేన్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్‌లోని డీపిఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆసిఫాబాద్ డీఎల్‌పీఓ, ఆసిఫాబాద్ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఒమర్ హుస్సేన్‌కు డీపిఓగా పూర్తి అదనపు బాధ్యతలు అందజేస్తూ జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఆసిఫాబాద్ గ్రామ పంచాయతీ సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

# నవంబర్ 30లోపు సిఎంఆర్ రైస్ డెలవరీ పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వం నిర్దేశించిన గడువు నవంబర్ 30లోగా సిఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ సిఎంఆర్ రైస్ డెలివరిపై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రైస్ మిల్లర్లు సకాలంలో ఖరీఫ్ 2022-23కు సంబంధించి సిఎంఆర్ గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ బాకీ ఉన్న మిల్లలర్లు నవంబర్ 30లోగా తప్పనిసరిగా పూర్తి చేయాలని ఆదేశించారు. సిఎంఆర్ రైస్ డెలీవరి బాకీ ఉన్న మిల్లులకు ఖరీఫ్ 2023-24 సీజన్ ధాన్యం కేటాయించడం జరిగిందని, సిఎంఆర్ రైస్ డెలీవరీ బాకీ ఎక్కువగా ఉన్న మొదటి 10 మిల్లర్లకు గడువులోగా డెలివరీ చేయకుంటే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈసమావేశంలో జిల్లా మెనేజర్ సివిల్ సప్లై శ్రీకాంత్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి ప్రేమ్ కుమార్, మిల్లర్లు, సంబంధిత అధికారులున్నారు.



## నల్లా వెంటే ఉంటామంటున్న కుర్మపల్లి గ్రామస్తులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పెద్దపల్లి మండలం కుర్మపల్లి గ్రామ ప్రజలు ఇటీవల బిఆర్ఎస్ టికెట్ వ్యవహారంలో అసంతృప్తిగా ఉన్న నల్ల మనోహర్ రెడ్డిని గ్రామానికి స్వచ్ఛందంగా మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. రాబోయే ఎన్నికల్లో నల్ల మనోహర్ రెడ్డి బరిలో ఉండాలని, తను ఏ పార్టీ నుంచి పోటీ చేసిన తామంతా నల్ల వెంట ఉండి భారీ మెజారిటీతో గెలిపించుకుంటామంటూ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నల్లా మనోహర్ రెడ్డి మాట్లాడుతూ కుర్మపల్లి గ్రామ ప్రజలలో ఉన్న చైతన్యానికి తను సర్వదా రుణ పడి ఉంటానని, తప్పకుండా రాబోయే రోజుల్లో మీ అందరి సహయ, సహకారాలతో ఎన్నికల బరిలో ఉంటానని అన్నారు. ప్రజలు మాట్లాడుతూ 24గంటలు నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సేవ చేస్తూ ఆపద సమయంలో అన్ని విధాలుగా ఆదుకుంటున్న నల్ల మనోహర్ రెడ్డి తమసంపూర్ణ మద్దతు తెలిపుతూ మేమంతా ఆయన వెంటే ఉండి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## సోషల్ సర్వీస్ ప్రచారంలో ముందుండాలి

**- ఎమ్మెల్యే కోనేరు కోనప్ప**

**- సోషల్ మీడియాలో సునామి సృష్టించాలి**

**- రాష్ట్ర కన్వీనర్ మన్నె క్రిషాంక్ ధినేష్ చౌదరి**

కాగజ్‌నగర్ , ప్రభాతవార్త :



సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఆధ్వర్యంలో నిర్వహించిన నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఆత్మీయ సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ మన్నె క్రిషాంక్ దినేష్ చౌదరి పాల్గొన్నారు. కాగజ్‌నగర్ పట్టణంలోని వినయ్ గార్డెన్స్‌లో నిర్వహించిన సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కన్వీనర్ మన్నె క్రిషాంక్ ధినేష్ చౌదరి ముఖ్యఅ తిథిగా పాల్గొని సోషనల్ మీడియా సైనికులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సద్దాం హుస్సేన్, కాగజ్‌నగర్ మార్కెట్ కమిటి చైర్మన్ కాసం శ్రీనివాస్, ట్రస్టు చైర్మన్ కోనేరు వంశీ , ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో ఈనెల 18న రాహుల్,ప్రియాంకగాంధీల పర్యటన

**- కొండగట్టు అంజన్నను దర్శించుకోనున్న కాంగ్రెస్ అగ్రనేతలు**

**- జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తాలో రోడ్ షో**

**- వివరాలు వెల్లడించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



కాంగ్రెస్ జాతీయ నాయకులు జగిత్యాల జిల్లాలో రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీలు ఈనెల 18న పర్యటించనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. 18న జగిత్యాల జిల్లా మల్యాల మండలంలో ప్రసిద్ధి గాంచిన కొండగట్టు అంజన్న స్వామిని దర్శించుకొని అనంతరం రాహుల్, ప్రియాకగాంధీలు జగిత్యా లకు వస్తారని జీవన్‌రెడ్డి పర్యటన వివరాలను వెల్లడించారు. అంజ న్నను దర్శించుకున్న అనంతరం జగిత్యాల కొత్త బస్టాండ్ చౌరస్తా వద్ద రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీలు రోడ్ షోలో పాల్గొంటారని పేర్కొ న్నారు. కొత్తబస్టాండ్ వద్ద రోడ్ షో కాంగ్రెస్ అగ్రనేతలు పాల్గొననున్న దృష్ట్యా ఆ ప్రాంతాన్ని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, ఏఐసిసి సెక్రటరీ సుశాంక్ మిశ్రా కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

## దిలావర్‌పూర్ మండల ముఖ్య నేతలతో అల్లోల గౌతంరెడ్డి భేటీ

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :




తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు నుంచి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీర్వాదంతో నిర్మల్ నియోజకవర్గాన్ని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారని బీఆర్ఎస్ యువజన నాయకులు అల్లోల గౌతంరెడ్డి అన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు గౌతంరెడ్డి ఆయా మండలాల వారీగా పార్టీ శ్రేణులతో సమావేశం అవుతున్నారు. ఈ నేపథ్యంలో దిలావర్‌పూర్ మండల పరిధిలోని లోలం, కాల్వ గ్రామాల ముఖ్య నేతలతో కొండాపూర్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో భేటీ అయ్యారు. సీఎం కేసీఆర్ అందిస్తున్న పథకాలు గడప గడపకు అందుతున్నాయని, వాటిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని కోరారు. నిర్మల్ నియోజకవర్గంలో రానున్న రోజుల్లో మరింత ప్రగతి సాధిస్తున్నదని వెల్లడించారు. మూడోసారి బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. కష్టపడి పనిచేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు ఉంటుందని పార్టీ అండగా నిలుస్తుంనది భరోసా ఇచ్చారు.

# జగిత్యాల వార్త

## వేతన సవరణ సంఘం ఏర్పాటు హర్షణీయం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ఎన్నికల కోడ్ రాక ముందే ఉద్యోగులు, పెన్షనర్ల కోసం వేతన సవరణ సంఘం ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యవర్గ సమావేశం స్థానిక సంఘ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ ఉద్యోగుల, పెన్షనర్ల పట్ల ప్రభుత్వంకు ఉన్న నిబద్ధత, స్నేహ పూర్వక చొరవకు నిదర్శనం ఆరోగ్యశ్రీ ట్రస్ట్ ఏర్పాటు అన్నారు. కాగా తమ రాష్ట్ర అధ్యక్షులు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి 18 శాతం మధ్యంతర భృతి ఇవ్వాలని, రావాల్సిన డిఏలు మంజూరు చేయాలని కోరామన్నారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, అసోసియేట్ అధ్యక్షుడు పిసి హన్మంతరెడ్డి, ఉపాధ్యాక్షులు వి. ప్రకాష్, ఎండి యాకూబ్, మహిళా కార్యదర్శి బొబ్బాటి కరుణ, జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్, కోరుట్ల యూనిట్ అధ్యక్షుడు పబ్బా శివానందం, ఉప్పుగళ్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర ప్లేస్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబురాలు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల పట్టణంలో సిద్ధార్థ విద్యా సంస్థల ఆధ్వర్యంలో స్థానిక రవీంద్ర ప్లేస్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నుండి విద్యార్థులు, బతుకమ్మలతో ర్యాలీగా స్థానిక



చింతకుంట తటాకం వరకు వెళ్లి బతుకమ్మలను నిమర్జనం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చేసిన నృత్యాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. పూలను పూజించే ఒక పండుగను బతుకమ్మని ఇలాంటి తెలంగాణ సాంప్రదాయాన్ని పెంపొందించే కార్యక్రమాలు ఎల్లవేళలా చేస్తుంటామని పాఠశాల నిర్వాహకులు సుమన్‌రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యా సంస్థల డైరెక్టర్స్ బి. శ్రీధర్‌రావు, బి. హరి చరణ్‌రావు, బి. రజిత, బి. అజిత, జె. మౌనిక, కె. కిషన్, జె. రాజులతో పాటు, ఉపాధ్యాయులు, పోషకులు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

మానకొండూర్, ప్రభాతవార్త :

మానకొండూర్ మండల పరిధిలోని ఈదులగట్టిపల్లి గ్రామశివారులో కరీంనగర్-వరంగల్ ప్రధాన రహదారిపై ఓగుర్తు తెలియని కారు ఢీకొన్న సంఘటనలో దాసరి వెంకటేష్(30)అనే యువకుడు మృతిచెందినట్లు స్థానికులు శుక్రవారం తెలిపారు. సైదాపూర్ మండలం వెన్నంపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటేష్ తన ద్విచక్ర వాహనంపై ఇంటినుండి పని నిమిత్తం కరీంనగర్ వెళ్తుండగా ఈదులగట్టపల్లి గ్రామశివారులోని కరీంనగర్ వరంగల్ ప్రధాన జీతీయ రహదారిపై గుర్తుతెలియని ఓకారు ఢీకొనడంతో దాసరి వెంకటేష్ తీవ్రగాయాలతో అక్కడే మృతిచెందాడని తెలిపారు. స్థానికి పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

# గ్రామ బహిష్కరణ చేసిన వ్యక్తులపై ఎస్సైకి ఫిర్యాదు

**మెట్‌పల్లి రూరల్ – ప్రభాతవార్త :** రామరావు పల్లె గ్రామ సర్పంచ్ భర్త తన కుటుంబాన్ని గ్రామం నుండి వెలివెయడంపై అవేదన చెందూ బాధితురాలు బడ్డి నర్మద కోరుట్ల ఎస్సైకి ఫిర్యాదు శుక్రవారం ఫిర్యాదు చేసింది. వివరాళ్ళోకి వెళితే..మెట్‌పల్లి మండలంలోని రామరావుపల్లె గ్రామానికి చెందిన బడ్డి నర్మద దళిత సామాజిక వర్గానికి చెందగా వ్యక్తిగత, రాజకీయ కక్ష్యతో తనకు ఎటువంటి ఆధారం లేకపోవడంతో గ్రామ సర్పంచ్ భర్త ఎగుర్ల రమేష్ చాలా రోజుల నుండి ఇబ్బంది పెడుతూ గత నెల 16న గ్రామ పెద్దలైన పులి వెంకట్, ఒల్లెం గంగరెడ్డి, పుపా ్పల ప్రతాప్, ఒల్లెం మొండి మల్లయ్య, ఇంద్రాల రాజనర్స య్య, చిన్నగంగారెడ్డి, అవుదుర్తి చిన్నగంగనర్స య్య, కొండ శ్రీనివాస్, పొన్నం రాజేంధర్‌గౌడ్, ఎడ్ల గంగాధర్, సర్పంచ్ ఎగుర్ల లక్ష్మిలతో కలిసి కుట్ర పన్ని గ్రామం నుండి బహిష్కరిస్తున్నట్లు గ్రామస్థులకు సూచించినట్లు బాధితురాలు నర్మద తెలిపారు. తనతో గ్రామంలో ఎవరూ మాట్లాడకూడదని, తన ఇంట్లో ఎవరూ ఏ శుభకార్యానికి వెళ్ళకూడదని ఎవరైనా మాట్లాడినట్లు తెలిస్తే వారికి రూ.10వేల జరిమానా అలాగే మాట్లాడేటప్పుడు ఎవరైనా చూసి తెలియజేసిన వారికి రూ.5వేల బహుమానం ఇస్తానని ప్రకటించి తనను మానసిక క్షోభకు గురి చేశారాని ఇట్టి చర్యలకు పాల్పడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని తనకు న్యాయం చేయాలని కోరుతూ కోరుట్ల ఎస్సైకి ఇచ్చిన వినతి ప్రతంలో బాధితురాలు నర్మద పేర్కొన్నారు.

# రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య కేసులో నిందితుల అరెస్ట్

**- వివరాలను వెల్లడించిన డిసిపి వైభవ్ గైక్వాడ్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.** గోదావరిఖనిలో జరిగిన రియల్ ఎస్టేట్ వ్యాపారి కొచ్చేర ప్రవీణ్ హత్య కేసులో నిందితుల అరెస్ట్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు పెద్దపల్లిలోని డిసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అరెస్ట్ వివరాలను చూపించారు. ప్రవీణ్ హత్య కేసులో నిందితులు ప్రవీణ్ భార్య కొచ్చెర లలిత, ఆమెకు సహకరించిన రామగుండంకు చెందిన మచ్చ సురేష్, ఇందారపు సతీష్, మందమర్రికి చెందిన నన్నపరాజు చంద్రశేఖర్, బీమ గణేష్, మాసు శ్రీనివాస్‌లను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఒక్క రోజు తిరగకుండానే నిందితులను అరెస్ట్ చేసి తెలిపారు. అయితే కొచ్చేర ప్రవీణ్ మరో మహిళతో సంబంధం ఏర్పరుచుకున్నాడని, ఈ విషయంలో తరుచూ ఇంట్లో గొడవలు జరిగాయని తెలిపారు. ఈ గొడవతో రోజూ మద్యం సేవిస్తూ వచ్చి ఇంట్లో గొడవ పడేవాడని తెలిపారు. దీంతో ప్రవీణ్ వద్ద పని చేస్తున్న మచ్చ సురేష్‌తో ప్రవీణ్ భార్య లలితకు పరిచయం ఏర్పడగా, తన బాధ వెల్లబుచ్చుకుందని తెలిపారు. దీంతో ప్రవీణ్ హత మార్చేందుకు వారిద్దరు కలిసి పతకం పన్నారని తెలిపారు. మద్యంసేవించి ఇంటికి వచ్చిన ప్రవీణ్ గాడ నిద్రలో ఉండగా, మచ్చ సురేష్ అతని మిత్రులు ఇందారపు సతీష్, మందమర్రికి చెందిన నన్నపరాజు చంద్రశేఖర్, బీమ గణేష్, మాసు శ్రీనివాస్ సహాయంతో పడుకొని ఉన్న ప్రవీణ్‌ను దిండు ముఖం నులిమి చంపారని, అంతేగాకుండా వారు పతకం ప్రకారం వెంట తెచ్చుకున్న పాముతో కాటు వేయించారని తెలిపారు. తరువాత దీన్ని సహజమరణంగా చీత్రికరించేందుకు ప్రయత్నించారని తెలిపారు. మృతుని తల్లి మరిమయ్య ఫిర్యాదుతో గోదావరిఖని వన్‌టౌన్ సిఐ ప్రమోద్ రావు కేసు నమోదు చేసుకొని, విచారణ చేపట్టి, హత్యగా గుర్తించి, నిందితులను తన సిబ్బందితో కలిసి చాకచక్యంగా పట్టుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, ఆరు సెల్‌ఫోన్స్, 34 గ్రాముల బంగారం చైన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో గోదావరిఖని ఎసిపి తులా శ్రీనివాస రావు, గోదావరిఖని సిఐలు ప్రమోద్ రావు, ప్రసాద్ రావు, సిబ్బంది ఉన్నారు.

## హమాలీలకు దసరా బోనస్ అందించిన అదనపు కలెక్టర్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



జిల్లా పౌరసరఫరాలసంస్థలో పని చేస్తున్న హమాలీలకు జిల్లా అదనపుకలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్ శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో దసరా బోనస్ చెక్కులను అందజేశారు. జిల్లా పౌరసరఫరాల సంస్థలోని మూడు మండలట స్థాయి స్టాక్ పాయింట్లలో పని చేసే 79 మంది హమాలీలకు, ముగ్గురు స్వీపర్లకు మొత్తం 82 మందికి ఒక్కొక్కరికి 6వేల 500 రూపాయల చొప్పున దసరా బోనస్ చెక్కులను అదనపు కలెక్టర్ అందించారు. అలాగే ప్రతి ఒక్క హమాలీలకు, స్వీపర్లకు 800 రూపాయలు స్వీట్స్ కోసం అందజేసి, హమాలీలకు, స్వీపర్లకు అదనపు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శికి ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.



మనసు సేవా సంస్థ ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన మున్సిపల్ కౌన్సెలర్ బూతగడ్డ సంపత్‌ను శుక్రవారం శాలువా కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అర్హులైన వారందరికీ చేరవేసేందుకు కృషి చేస్తున్నారని, నిత్యం ప్రజల కోసం, వారి సంక్షేమం కోసం కృషి చేసే వ్యక్తిగా సంపత్‌కు పేరుందని కొనియాడారు. కార్యక్రమంలో మనసు సేవా సంస్థ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్, నూనె పరమేశ్వర్, బూతగడ్డ అజయ్, చంద్రగిరి రవి, చంద్రగిరి శరత్ బాబు, నక్క సంతోష్, నక్క సతీష్, ములుగూరి సత్యం, పెనగొండ శ్రీనివాస్ తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు

**- స్వాగతం పలికిన డిసిసి అధ్యక్షులు మక్కాన్‌సింగ్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ నుంచి భారీగా చేరారు. అంతర్గాం మండలంసోమనపల్లి, ముర్మూర్ గ్రామాల నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. రామగుండంలో బిఆర్ఎస్ పాలనకు విసుగు చెంది, మోసగిస్తున్న తీరును వ్యతిరేకిస్తూ పేదలకు, రైతులకు, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ హయాంలోనే న్యాయం జరుగుతుందని, రామగుండంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ గెలవాలని ఆకాంక్షిస్తూ వీరు కాంగ్రెస్‌లో చేరారని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. ముర్మూర్ మాజీ సర్పంచ్ గోపు కొమురయ్య, నూతి శ్రీనివాస్, సంకటి మహేష్, కుమార్, జూల రవి, రమేష్, 200 మంది మహిళలు, సోమనపల్లి గ్రామానికి చెందిన 20 మంది రైతులు ఆకుతోట కొమురయ్య, గడదాసు వీరస్వామి, పోచంపల్లి భూమయ్య, గంబోతుల శ్రీనివాస్ తదితరులుమాజీ ఎంపిపి, కాంగ్రె జిల్లా అధికార ప్రతినిధి ఉరిమెట్ల రాజలింగం ఆధ్వర్యంలో కాంగ్రెస్ చేరగా, శుక్రవారం వారికి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నిత్యం రామగుండం ప్రజల కోసం పోరాడుతున్న తనకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని, అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని అన్నారు. కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల మహేష్‌తోపాటు తదితరులున్నారు.

## ప్రాజెక్టును సందర్శించిన ఇరిగేషన్ అధికారులు

**కడెం, ప్రభాతవార్త :**

నిర్మల్ జిల్లా కడెం ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు స్థితిగతులను గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సెక్రటరీ ఇరిగేషన్, ఈఈ వెంకటస్వామి పరిశీలించారు. ఈసందర్భంగా ప్రాజెక్టు వరదగేట్లను గేట్ల కింద ఉన్న గ్యాలరీని జిఆర్ఎంబి అధికారులు పరిశీలించి ప్రాజెక్టు స్థితిగతుల పట్ల ప్రాజెక్టు ఇంచార్జి ఈఈని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# మెట్‌పల్లి వార్త



## ఇసుక అక్రమంగా రవాణా చేస్తే కేసులు

**-ఎస్సై అంజనేయులు**



**కోనరావుపేట, ప్రభాతవార్త** ఇసుక అక్రమంగా రవాణా చేస్తే ఎంతటివారైనా కేసులు నమోదు చేయడం జరుగుతుందనీ ఎస్సై అంజనేయులు హెచ్చ రించారు. శుక్రవారం కోనరావుపేట పోలీస్‌స్టే షన్‌లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లా డుతూ మండలంలో ఇసుక రవాణా పూర్తిగా అదుపులో ఉందనీ అన్నారు. అనుమతులు తీసుకోని, నిర్థేశించిన ప్రాంతం నుంచి ఇసుకకు రవాణా చేయాలన్నారు. పోలీస్‌లు ఎవరికి వత్తాసు పలకడం లేదనీ, చట్ట పరిధిలో అందరూ సమానమే అన్నారు. పర్మిషన్ లేకుండా ఇసుక రవాణా చేస్తే, ఉపేక్షించేది లేదన్నారు. అందులో భాగంగా నిజామాబాద్ గ్రామానికి చెందిన ఇసుక ట్రాక్టర్ టీఎస్ 23 టీ 7547 పై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో అక్ర మంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు తెలిస్తే, వెంటనే పోలీస్‌లకు సమాచారం అందించాలన్నారు. వారి పేర్లను గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. గ్రామాల్లో ప్రధాన కూడలీల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటుకు స్వచ్ఛంద సంస్థలు, నాయకులు ముందుకు రావాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో అపరిచితులు, అనుమానితులు సంచరిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలన్నారు. ఏమైనా సమస్యలుంటే నేరుగా స్టేషన్‌లో సంప్రదించాలన్నారు. గంజాయి రవాణా అరికట్టడంతో ప్రజలు పోలీస్‌లకు సహకరించాలని, ఏవరైనా విక్రయించిన, వాడిన వారి సమాచారాన్ని పోలీస్‌లకు అందించాలని ఎస్సై అంజనేయులు కోరారు.

## కానిస్టేబుల్‌గా ఎంపికైన అభిషేక్‌ను సన్మానించిన కాంగ్రెస్ శ్రేణులు

మెట్‌పల్లి అర్బన్ – ప్రభాతవార్త :



ఇటీవల టిఎస్‌ఎస్పి కానిస్టేబుల్‌గా ఎంపికైన అభిషేక్‌ను పట్టణ కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు అందె భవిత, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎంఎ ముఖీమ్‌లు శుక్రవారం శాలువతో, పూలమాలలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గానికి చెందిన అభిషేక్ కష్టపడి చదివి టిఎస్‌ఎస్పి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపిక కావడం పట్టణానికే గర్వకారణమని, అభినందనీయమని తెలిపారు. ఇంకా ముందు ముందు ఎన్నో ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు అందె మారుతి, ప్రధాన కార్యదర్శి రాంప్రసాద్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఎల్లెందుల రాజు, సీనియర్ నాయకులు పుప్పాల నాగేష్, రాజోజి, రాజేశం, మంతిని నారాయణ, నాయి బ్రాహ్మణ సంఘం మాజీ అధ్యక్షుడు శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన మైనారిటీలకు సంక్షేమ పథకాలు మంజూరు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.

అర్హులైన మైనారిటీలకు సంక్షేమ పథకాలు మంజూరు చేయాలని కోరుతూ పెద్దపల్లి బిఆర్ఎస్ నియోజక వర్గ ఇన్‌ఛార్జి రవీందర్ సింగ్‌కు తెలంగాణ మ్యాట్రిమోనియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ జాహిద్ అలీ శుక్రవారం వినతి అందజేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన డబుల్ బెడ్ రూం, ముస్లిం మైనారిటీ బంధు తదితర పథకాలను పేద మైనారిటీలందరికీ వర్తించేలా తనవంతు కృషి చేయాలని ఆయనను కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

- 8వ రోజు విజయవంతమైన ప్రజా దీవెన యాత్ర
- ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు
- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్

గోదావరిఖని, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు సమగ్ర న్యాయం జరిగిందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. దేశంలో పేద ప్రజలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, పెద్ద పెద్ద ప్రైవేట్ సంస్థలు జాతీయం చేసి పేదల అందరికీ న్యాయం చేసిన చరిత్ర స్వర్గీయ ఇందిరా గంధీ చరిత్ర అని, ఇప్పుడు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు తిరిగి మంచి రోజులు వచ్చినట్లేనని ఆయన అన్నారు. రామగుండం నియోజక వర్గంలో జరుగుతున్న ప్రజా దీవెన యాత్రలో భాగంగా శుక్రవారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు ముఖ్యంగా యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మక్కాన్‌సింగ్ ఈ సారి ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదం పొందుతారని ప్రజలు భావిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన ప్రజాదీవెన యాత్ర శుక్రవారం విజయవంతంగా జరిగింది. కార ఒపరేషన్ పరిధిలోని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి, 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి ఉమా దేవి ఆధ్వర్యంలో, 26వ డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి, సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కెసిఆర్‌ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం, మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ అంటూ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ, ప్రజలను గోస పెట్టిన ప్రభుత్వానికి ఘోరీ కట్టాలని అన్నారు. 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న నన్ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, వివిధ డివిజన్ అధ్యక్షులు, మహిళా, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ, వివిధ డివిజన్ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## వరి కోతలు షురూ... ధాన్యం కొనుగోలు ఎప్పుడో..?

ముస్తాబాద్, ప్రభాతవార్త.

మండలంలోని ఆవునూరు, తుర్కపల్లె, రామలక్ష్మణ పల్లె, కొండాపూర్ గ్రామాల్లో వరికోతలు మొదలైన వేళ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ఏర్పాటు చేస్తారో అని రైతులు ఎదురు చూస్తున్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోనే అన్నపూర్ణగా పేరొందిన మానేరు పరివాహక ప్రాంత గ్రామాలు అవి ఆ గ్రామాల్లో వరి పంట ముందుగా కోతకు వస్తుంది. మిగతాగ్రామాల్లో పంట కోతలయ్యాక ప్రభుత్వం ధాన్యం కొనుగోల్లు చేపట్టడంతో ప్రతీ పంటకు ముందుగా పంట చేతికి వచ్చే గ్రామాల రైతులధాన్యం తక్కువ ధరకు దళారులకు అమ్ముకొని తీవ్రంగా నష్టపోతున్నారని ఆ గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం జరిగిన ఓ మండల స్థాయి సమావేశంలో మండల ప్రజాప్రతినిధుల ముందు రైతులు మా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ముందుగా ఏర్పాటు చేయాలని, నలభై శాతం ధాన్యం రైతులు దళారులకు మద్ధతు ధర కన్నా తక్కువకు అమ్ముకున్నాక ఆయా గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే లాభం లేదని రైతులు ప్రజాప్రతినిధుల ముందు వారి గోడు వెళ్లబోసుకున్నారు. పంట చేతికి వచ్చి ధాన్యం



కళ్ళాల్లోకి చేరుతున్న తరుణంలోనైనా నాయకులు స్పందించి తక్షణమే ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

## నక్రిష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబరాలు

రామగిరి-ప్రభాతవార్త



రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అట్టహాసంగా జరుపుకున్నారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రదానోపాద్యాయులు బర్ల శ్రీనివాస్ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంబించారు. అనంతరం బతుకమ్మ పండగను ఉద్దేశించి వారు మాట్లాడుతూ ప్రపంచానికి మన తెలంగాణ సంస్కృతిని చాటి చెప్పిన పండుగ బతుకమ్మ అని గుర్తు చేస్తూ, ప్రతి ఒక్కరు సంస్కృతి, సాంప్రదాయాన్ని క్రమం తప్పకుండా పాటించాలని, బొడ్డెమ్మ ఆరంబం నాటి నుండి మహా అష్టమి వరకు బతుకమ్మ ఆటను ఆకాశమే హద్దుగా అన్నట్లు వివిధ రకాల జానపద గేయాలు, ప్రకృతి పులకరించే పాటలతో చూడచక్కగా వేడుకలను జరుపుకుంటారని, ఊరూ, వాడా అని తేడా లేకుండా రెట్టింపు ఉత్సాహంతో పండుగను వైభవోపేతంగా నిర్వహించుకుంటారని అన్నారు. సమాజంలో ఐక్యత, ప్రేమ అనురాగాన్ని ఆవిష్కరించే పండుగ ఇదేనని తెలుపుతూ ప్రకృతి ఒడిలో దొరికేటువంటి వివిధ రకాల పూలతో అందంగా అలంకరించి, గౌరిమాత కృపను పొందుతారన్నారు. సమారు 400 మంది విద్యార్థినులు సాంప్ర దాయ దుస్తుల్లో విచ్చేసి పాఠశాలలో పండుగ వాతావరనాన్ని రెట్టింపు చేశారు. అదేవిధంగా 50కి పైగా బతుకమ్మలను విద్యార్థులు వివిధ రూపాల్లో తయారుచేసి వారి అనందాన్ని కోలాటం, నృత్యాల ద్వారా ప్రదర్శించారు పాఠశాల డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాద్యాయుని, ఉపాద్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్తులు పాల్గొన్నారు.

## పలువురు బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం మైదంబండ గ్రామానికి చెందిన ఎర్రం రవీందర్, ఎర్రం రాయమల్లు, ఎర్రం శ్రీలత ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అలాగే హరిపురంకు చెందిన అనుముల కోమలత ఇటీవల మృతి చెందగా, ఆమె కుటుంబాన్ని కూడా పరామర్శించి, మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఆయన వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పిటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, గ్రామ అధ్యక్షుడు బూడిద శ్రీనివాస్, వార్డు సభ్యులు బియ్యాని మహేందర్, పందుల భాస్కర్, బిసి సెల్ అధ్యక్షులు ఎర్రం సంతోష్, యూత్ అధ్యక్షుడు సాగర్, వైస్ ప్రెసిడెంట్ కలవేన కుమార్, జనరల్ సెక్రటరీ ఎర్రం సురేష్, నాయకులు రాజబాబు, రవీందర్, రాజేందర్, చిన్ని, నాగరాజు, నర్సయ్య, సమ్మయ్య, లక్ష్మణ్, రమేష్ తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల వార్త



## బియ్యం వితరణ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త ః



పట్టణంలోని 36వార్డు ప్రగతినగర్ చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన బూర లక్ష్మి కుటుంబాన్ని వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు పరమర్శించారు. శుక్రవారం లక్ష్మి కుటుంబ సభ్యులను పరమర్శించి వారి కుటుంబానికి 50 కిలలో బియ్యం అందజేశాడు. ఈ కార్యక్రమంలో గడ్డ వెంకటేష్, కొక్కుల నర్సయ్య, మల్లయ్య. దాసరి నరేష్, అంబదాస్, గడ్డం గురులింగం ఆడెపు మల్లేశం, బైరి సరిత తదితరులు పాల్గొన్నారు.

## రెస్క్యూ పోటీల విజేతలను అభినందించిన అడ్రియాల జిఎం

రామగిరి-ప్రభాతవార్త



రామగుండం-2 ఏరియాలోని మైన్స్ రెస్క్యూ స్టేషన్లో ఈనెల 10,11వ తేదిల్లో నిర్వహించిన 52వ జోనల్ మైన్స్ రెస్క్యూ పోటీలలో పాల్గొని మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్న ఆర్జీ3 అండ్ ఏపిఏ మరియు ఆర్జీ2 ఏరియా రెస్క్యూ బృందాన్ని అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కె.వెంకటేశ్వర్లు అబినందించారు. ఇట్టి బృందం లో పాల్గొన్న ఏఎల్‌పి గనికి చెందిన కె.అనిల్ కుమార్ టీం కేప్టెన్, సభ్యులు పి.పవన్, ఆర్.శ్రీకాంత్, ఆలీ, రాకేష్, తిరుపతి, శ్యామ్ లను శుక్రవారం ఏఎల్‌పి గని ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఏపిఏ జిఎం కే.వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థలో రెస్క్యూ సిబ్బందికి మంచి గుర్తింపు ఉందని, భవిష్యత్తులో మరిన్ని బహుమతులు గెలవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రెస్క్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లా స్థాయి ఎస్‌జిఎఫ్ క్రీడా పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా స్థాయి ఎస్ జిఎఫ్ క్రీడా పోటీలు సుల్తానాబాద్ మండలం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో ఉత్సాహంగా జరి గాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దపల్లి జిల్లా విద్యా శాఖ అధికారిని డి.మాధవి, డివైఎస్‌ఓ సురేష్ పాల్గొని క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ క్రీడల వల్ల మానసిక దారుణ్యానికి దోహద పడుతాయని, క్రీడాకారులు గెలుపోటములు సమానంగా తీసుకోవాలని, ఓడినంత మాత్రాన కృంగి పోకుండా గెలుపు కోసం ప్రయత్నించాలని అన్నారు. ముగింపు కార్యక్రమంలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్‌జిఎఫ్ సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్, స్పోర్ట్ క్లబ్ అధ్యక్షులు ముస్తాల రవీందర్, స్పోర్ట్స్ క్లబ్ ఉపాధ్యక్షుడు పెద్దన్న, పేట సెక్రటరీ సురేందర్, అంతటి శంకరయ్య, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీధర్, జోన్ కన్వీనర్లు, మండల కన్వీనర్లు, దాసరి రమేష్, ఆసియా, సంధ్య, వ్యాయామ ఉపాధ్యాయులు లక్ష్మణ్, సత్యం, కుమార్, ప్రణయ్, జావేద్, హరికృష్ణ, సోమశేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో బిఆర్‌ఎస్ గెలుపు ఖాయం

**- కార్యకర్తలు, నాయకులు పార్టీ వెంటే.. రాష్ట్ర ఉపాధ్యక్షులు కెప్టెన్ లక్ష్మికాంతారావు**



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీకి బలమైన ప్రజానీకం, కార్యకర్తలు, నాయకులు, అన్ని వర్గాల వారు పార్టీ వెంటే ఉన్నారని, 10సంవత్సరాలలో నియోజకవర్గంలోని జరిగిన అభివృద్దే.. బిఆర్‌ఎస్ పార్టీని గెలిపిస్తుందని, మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్‌ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కెప్టెన్ వి లక్ష్మికాంతారావు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి, మండలి విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి హుజురాబాద్ మండలం సింగాపూరంలో కెప్టెన్ లక్ష్మికాంతారావును మర్యాదపూర్వకంగా కలిసారు. గంట పాటు నియోజకవర్గంలోని ప్రతిపక్ష రాజకీయ పార్టీల అభ్యర్థులు, వారి బలాబలాలు, వారి బలహీనతలు, వారి వల్ల ఎదురయ్యే సమస్యలపై సమలోచనలు చేసినట్లు తెలిసింది. అనంతరం కెప్టెన్ లక్ష్మికాంతారావు విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీకి డోకాలేదన్నారు. పార్టీ ఆవిర్భావించిన తర్వాత బిఆర్‌ఎస్ పార్టీ రథసారధి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు మీద ఉన్న నమ్మకంతో ఇప్పటి వరకు ఆరుసార్లు హుజురాబాద్ ప్రజలు బిఆర్‌ఎస్ పార్టీకి పట్టాం కట్టారని, ఆ నమ్మకానికి తగ్గట్టు నియోజకవర్గంలో కొట్లాది రూపాయలతో అన్ని వర్గాల ప్రజల డిమాండ్ మేరకు సమూచిత స్థానం కల్పించి, అభివృద్ది పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రేపు రానున్న కాలంలో పూర్తి స్థాయి మౌళిక సదుపాయాలు శ్రీకారం చుడతామన్నారు. బిఆర్‌ఎస్ పార్టీకి నియోజకవర్గంలో ప్రజల సంపూర్ణ మద్దతు ఉన్నదని, కెప్టెన్ లక్ష్మికాంతారావు పూర్తి భరోసా వ్యక్తం చేసారు. 2021లో జరిగిన ఉప ఎన్నికలో వ్యక్తిమీద ఉన్న సానుభూతితో ఆనాడు ఫలితం తారుమారు అయిందని, ఈనాడు భారతీయ జనతా పార్టీకి హుజురాబాద్‌లో కానీ, రాష్ట్ర నలుమూలాల కానీ ఎక్కడ గెలుపొందే అవకాశం లేదని లక్ష్మికాంతారావు జోస్యం చెప్పారు. రేపు రాష్ట్రంలో మూడోసారి బిఆర్‌ఎస్ పార్టీ అధికారం చేపట్టబోతున్నదని, హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసిఆర్ చరిత్ర పూటల్లో నిలుస్తారని కెప్టెన్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ కుమ్ములాటలతో సతమతమవుతున్నదని, రాష్ట్రంలో రేపు జరిగే ఎన్నికలలో ఆ పార్టీ ప్రతిపక్ష పార్టీ హోదాలో నిలుస్తుందని, అంతకుమించి ఆ పార్టీ అధినేతలు కంటున్న కలలు అవి పగటికలలు అని అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గంలో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి యువకుడు, ఉత్సాహ వంతుడని, అధిష్టానం ఒప్పించి, మెప్పించి నియోజకవర్గ అభివృద్ధికి ఎన్ని నిధులైన తీసుకువచ్చే సత్తా ఉన్న నాయకుడని, ఒక్కసారి ప్రజలు పెద్ద మనస్సుతో కౌశిక్‌రెడ్డిని ఆశీర్వదించాలని కెప్టెన్ లక్ష్మికాంతారావు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేసారు. బిఆర్‌ఎస్ శ్రేణులు, నాయకులు, ప్రజాప్రతనిధులు, కష్టించి కృషి చేయాలని పార్టీలో వ్యక్తులు ముఖ్యం కాదని, పార్టీ ముఖ్యం అని ఆయన అన్నారు. తాను నియోజకవర్గ పరిస్థితులపై ఏరోజుకు ఆరోజు సమాచారం తెలుసుకుంటున్నానని, అన్ని గ్రామాల పరిధిలో ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు ప్రతి గడపకు ఎదో పథకం చేరిందని, ఆ అభివృద్ధి పనులపై ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఉందన్నారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి, పలువురు బిఆర్‌ఎస్ నేతలు ఉన్నారు.

# బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై ప్రజలు విసుగు చెందారు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సునీల్‌రెడ్డి**



**మంథని - ప్రభాతవార్త:** రాష్ట్రంలో అవినీతి అక్రమాలతో నడుస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వంపైన ప్రజలు విసిగిపోయారని ప్రజలందరూ బిజెపివైపు చూస్తున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చందుపట్ల సునీల్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంథని పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వివిద మండలాలనుండి వివిధ పార్టీలనుండడి వచ్చిన మహిళలు బిజెపిలో చేరగా వారికి సునీల్‌రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంథని నియోజకవర్గంలో రోజురోజుకు బిజెపి పార్టీ పట్ల ఆదరణ పెరుగుతుందన్నారు. ఇక్కడ కాంగ్రెస్, బిఆర్‌ఎస్ పార్టీలకు మనుగడలేకుండా పోయిందన్నారు. మంథనిలో 40సంవత్సరాల నుండి కాంగ్రెస్, 10 సంవత్సరాల నుండి బిఆర్‌ఎస్ పార్టీ దౌర్జన్యాలను చూసి ప్రజలు విసిగి పోయారని వీరి అసమర్థ పాలనకు చరమగీతం పాడేవిధంగా ప్రజలు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపిని గెలిపించే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. అవినీతి అక్రమంగా ఆస్థులు సంపాదించుకుని మళ్లీ ప్రజలను మోసం చేయటానికి డబ్బు సంచులు, మద్యం సీసాలతో వస్తున్నారని అలాంటి వారికి ప్రజలు తగిన విధంగా బుద్దిచెప్పాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార పార్టీ ప్రతినిధి పోతరవేన క్రాంతికుమార్, అసెంబ్లీ కన్వీనర్ మల్క మోహన్‌రావు, కోకన్వీనర్ నాంపల్లి రమేష్, నాయకులు కోరబోయిన మల్లికార్జున్‌పటేల్, చిలువేరి సతీష్‌కుమార్, బూడిద తిరుపతి, బోసెల్లి మౌనిక, బోగోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అన్ని రకాల అభివృద్ధి

**- అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు - జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం అన్ని రకాల అభివృద్ధి చెందిందని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల పట్టణ 19వ వార్డు జంబిగద్దెకు చెందిన 200 మంది గౌడ సంఘం, మైనార్టీ, ఇతర వర్గాల యువకులు బిఆర్‌ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్‌ఎస్ పార్టీలో చేరగా బిఆర్‌ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల అభివృద్ధి చెందిందని, ఉమ్మడి రాష్ట్రంలో జగిత్యాల అభివృద్ధిపై రాష్ట్ర ఏర్పాటు తర్వాత జగిత్యాల అభివృద్ధిపై ఒకసారి చర్చ చేయాలని అన్నారు. యువకులకు, మహిళలకు, వృద్ధులకు అన్ని వర్గాల ప్రజలకు కెసిఆర్ అంటే ఒక భరోసా అని అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రం చేయడం, మెడికల్ కాలేజి మంజూరు చేయడంతో సామాన్యులకు ఉపయోగమని అన్నారు. సీటి స్కాన్, డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేసుకున్నామన్నారు. జిల్లాగా చేయడంతో 56 రకాల ప్రభుత్వ విభాగాలు జిల్లా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలకు పరిపాలన సౌలభ్యం కలిగిందన్నారు. 500 కోట్లతో మెడికల్ కాలేజి నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. 600 పడకలు ఆసుపత్రిగా మారనుందన్నారు. 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేయడం గొప్ప విషయమన్నారు. రోజూ 3 వేల వరకు ఉచిత పరీక్షలు, పట్టణంలో రోడ్లు, డివైడర్‌లు, వైకుంఠ దామాలు, పార్కులు, మార్కెట్‌లు, ఓపెన్ జిమ్‌లు, బతుకమ్మ తంతేలు, అభివృద్ధి చేసుకున్నామన్నారు. కళ్యాణలక్ష్మి, ఆసరా పెన్షన్, కెసిఆర్ కిట్, రైతు బంధు, భీమా, ఆరోగ్య మహిళ ఇలా అనేక సంక్షేమ పథకాలు రాష్ట్రంలో అమలు చేస్తున్నామని అన్నారు. మన బస్తీ మన బడితో పాఠశాలలో మౌళిక సదుపాయాల అభివృద్ధికి కృషి చేస్తున్నారన్నారు. యావర్ రోడ్డును 1000 మీటర్ల వెడల్పు, అండర్ గ్రౌండ్ డ్రైనేజితో చేయడం జరిగిందన్నారు. అమరవీరుల స్థూపం, లింగం చెరువు అభివృద్ధి కుటుంబంతో వెళ్లి ఆస్వాదించాలని కోరారు. కులాలు, మతాలు, అతీతంగా పట్టణం అభివృద్ధి దిశగా ముందుకు అడుగులు వేస్తుందని అన్నారు. 9 జూనియర్ గురుకుల కళాశాలలు, మహిళ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఏర్పాటు, బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ గురుకులాలు ఏర్పాటు చేయాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు జరుగుతున్నాయని అన్నారు. హైదరాబాద్ తర్వాత వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా జగిత్యాల అని కెటిఆర్ సోషల్‌మీడియా వేదికగా ప్రశంసించారు. డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చారిత్రాత్మక విషయం ఇంకా 800 పైగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఉన్నాయన్నారు. మరోసారి అవకాశం ఇవ్వాలని అభివృద్ధి చేసి చూపిస్తామని కోరారు. లైబ్రరీ చైర్మన్ డా.చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్, గట్టు సతీష్, కౌన్సిలర్‌లు ముస్కు నారాయణరెడ్డి, క్యాదాసు నవీన్, పంబాల రామ్‌కుమార్, పట్టణ ఉపాధ్యాక్షులు ఓల్లెం మల్లేశం, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ అలిశెట్టి వేణు, నాయకులు రంగు మహేష్, రామకృష్ణ, రాగుల రాజు, రాజ్‌కుమార్, మతీన్, గాజుల ప్రతాప్‌గౌడ్, క్యాదాసు నాగయ్య, అనిల్, కార్మిక విభాగం అధ్యక్షులు శ్రీనివాస్, యూత్ ఉప అధ్యక్షులు పవన్‌గౌడ్, నుకపల్లి రాజన్న, ప్రసాద్‌గౌడ్, అమీన్, మొసిన్, అతెమ్మద్‌ఉల్ హక్, జలీల్ పాల్గొన్నారు.

# రామగుండంను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి

**- రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** బొగ్గు బాయిలు మూత పడితే గోదావరిఖనికి భవిష్యత్ లేదనే నానుడిని దూరం చేసి, గోదావరిఖనికి అనంతమైన భవిష్యత్‌ను కల్పించాలని, రామగుండం నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దేలా సిఎం కెసిఆర్, మంత్రులు కెటిఆర్, కొప్పుల ఈశ్వర్ సహకారంతో కృషి చేస్తున్నానని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. ఎమ్మెల్యే చందర్ శుక్రవారం విజయవాడలోని ఇంద్రకీలాద్రిపైనున్న దుర్గా మల్లేశ్వర స్వామిని దర్శించుకొని భవానీ దీక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా శరన్నవరాత్రులను పురస్కరించుకొని నవరాత్రి దీక్షలు గత నాలుగు సంవత్సరాలు భవానీ మండల దీక్షను స్వీకరిస్తున్నానని అన్నారు. కెసిఆర్ హ్యాట్రిక్ సిఎంగా రాష్ట్ర ప్రజలకు మరింత సేవ అందించే విధంగా దీవించాలని, కెసిఆర్‌కు ప్రజల సంపూర్ణ మద్ధతు ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. కరోనా మూలంగా రెండు సంవత్సరాల పాలన కుంటు పడినా, దాదాపు మూడు సంవత్సరాల కాలంలో నా జీవితం ప్రజా సేవకే అంకితమని చెప్పినట్లుగా రోజుకు 16గంటలు ప్రజా సేవలోనే గడిపానని అన్నారు. నియోజక వర్గంలో ఎటూ చూసిన గణనీయమైన అభివృద్ధి కంటికి కనబడుతోందని, అదే తన పాలనకు నిదర్శనమని అన్నారు. అభివృద్ధి కొనసాగింపు కోసం రానున్న ఎన్నికల్లో ప్రజలంతా తనను ఆశీర్వదించాలని కోరారు.

# కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం జరుగుతుంది

**- 8వ రోజు విజయవంతమైన ప్రజా దీవెన యాత్ర - ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు**

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు సమగ్ర న్యాయం జరిగిందని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రామగుండం నియోజక వర్గ ఇన్‌ఛార్జి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ అన్నారు. దేశంలో పేద ప్రజలకు వెట్టి చాకిరి నుంచి విముక్తి కలిగిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి చెందుతుందని, పెద్ద పెద్ద ప్రైవేట్ సంస్థలు జాతీయం చేసి పేదల అందరికీ న్యాయం చేసిన చరిత్ర స్వర్గీయ ఇందిరా గంధీ చరిత్ర అని, ఇప్పుడు దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పేద ప్రజలకు తిరిగి మంచి రోజులు వచ్చినట్లేనని ఆయన అన్నారు. రామగుండం నియోజక వర్గంలో జరుగుతున్న ప్రజా దీవెన యాత్రలో భాగంగా శుక్రవారం నాడు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు డివిజన్లలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రజలు ముఖ్యంగా యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని మక్కాన్‌సింగ్ ఈ సారి ప్రజాప్రతినిధిగా ప్రజల ఆశీర్వాదం పొందుతారని ప్రజలు భావిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చేపట్టిన ప్రజాదీవెన యాత్ర శుక్రవారం విజయవంతంగా జరిగింది. కార ఒపరేషన్ పరిధిలోని 25వ డివిజన్ కార్పొరేటర్ నగునూరి సుమలత రాజు, డివిజన్ అధ్యక్షులు మిట్టపల్లి, 26వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దాసరి సాంబమూర్తి ఉమా దేవి ఆధ్వర్యంలో, 26వ డివిజన్ అధ్యక్షులు గుంపుల తిరుపతి, సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజలు ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. మాయ మాటలతో ప్రజలను మోసం చేస్తున్న బిఆర్‌ఎస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు. కెసిఆర్‌ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల క్రితం ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి అమలు కాలేదని, ఇంటికో ఉద్యోగం, దళితులకు మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూం, మైనారిటీలకు 12శాతం రిజర్వేషన్ అంటూ మాయ మాటలు చెప్పి ప్రజలను మోసం చేస్తూ, ప్రజలను గోస పెట్టిన ప్రభుత్వానికి ఘోరీ కట్టాలని అన్నారు. 20 సంవత్సరాలుగా ఈ ప్రాంత సమస్యలపై పోరాటం చేస్తున్న నన్ను చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, ఎస్సీ సెల్, బిసి సెల్, వివిధ డివిజన్ అధ్యక్షులు, మహిళా, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ, వివిధ డివిజన్ నివాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 15 నుంచి 23 వరకు మహాశక్తి దేవాలయంలో శ్రీదేవి నవరాత్రోత్సవాలు

- 20వ తేదీ మూల నక్షత్రంలో అమ్మవారి పల్లకి సేవ

**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని మహిమాన్విత శ్రీ మహాదుర్గ, శ్రీ మహాలక్ష్మి, శ్రీ మహాసరస్వతి అమ్మవార్ల దివ్యక్షేత్రం శ్రీ మహాశకిన దేవాలయంలో శ్రీ దేవీ నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. అందుకోసం శ్రీ మహాశక్తి దేవాలయంతోపాటు ఆలయ పరిసరాల వీధులన్ని సర్వాంగ సుందరంగా ముస్తాబవు తున్నాయన్నారు. శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ విద్యారణ్య భారతీ స్వాముల ఆశీస్సులతో ఈనెల 15 నుండి ప్రారంభమవుతున్న దేవీ నవరాత్రోత్సవాలను 23వ తేదీ వరకు కన్నుల పండుగగా, ఘనంగా నిర్వహించడానికి ఆలయ నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. దేవాలయ ప్రాంగణాన్ని, ఆలయానికి వచ్చే రహదారులను ఆకర్షణీయమైన విద్యుద్దీపాలతో ముస్తాబు చేస్తున్నారు.



ఈనెల 15 నుంచి 23 వరకు ప్రతిరోజు వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు.

# కరీంనగర్ వార్త

# అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీలకు ఎంపిక



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త :** విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని, అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లిలోని అల్ఫోర్స్ బాలుర జూనియర్ కళాశాలలో కళాశాలకు చెందినటువంటి విద్యార్థులు రాష్ట్ర స్థాయి జూనియర్ నెట్‌బాల్ పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసినటువంటి విజయోత్సవ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ప్రాథమికంగా విద్యార్థులకు కళాశాలలో ఎంపిక నిర్వహిస్తామని అందులో ప్రతిభ కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో గత నెల 29వ తేదీన నూకలమర్రిలోని జడ్పీహెచ్ఎస్‌లో నిర్వహింపబడిన జిల్లా స్థాయి జూనియర్స్ నెట్‌బాల్ పోటీలలో కళాశాలకు చెందిన ఆర్.కార్తిక్, ఎస్.అజయ్, జి.అంజిమనీశ్వర్ రెడ్డి, బి.శివాజి చారి, జి.మనిచంద్, జి.సిరిశరణ్ అత్యుత్తమ ప్రదర్శనతో ఘన విజయం సాధించడమే కాకుండా త్వరలో నిర్వహింపబడే రాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు ఎంపికవడం చాలా హర్షనీయకమని తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా విజేతలకు పుష్పగుచ్ఛాలతో పాటు అర్హత పత్రాలను అందజేసి భవిష్యత్తులో జరిగే మరిన్ని పోటీలలో అద్భుతమైన విజయాన్ని నమోదు చేసి తెలంగాణ రాష్ట్ర కీర్తి పతాకాన్ని రెపరెపలాడించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల

# బతుకమ్మ సంబరాలు



**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల బతుకమ్మ ఉత్సవాలను ఈఎన్ గార్డెన్స్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ సంబరాలకు కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై, జ్యోతి ప్రజ్వలన గావించి, బతుకమ్మ సంబరాలను ప్రారంభించారు. విద్యార్థినీలు, మహిళా అధ్యాపకులు రంగు రంగుల, రకరకముల పూలతో బతుకమ్మలని అందంగా తయారు చేశారు. ప్రాంగణాన్ని ముగ్గులతో అలంకరించి బతుకమ్మ ఆటల్ని ఆనందోత్సాహాలతో ప్రారంభించారు. బతుకమ్మ పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ, దాండియా ఆటలతో, కోలాటలతో పండుగ వాతావరణాన్ని తలపించారు. ఈ కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకమైన బతుకమ్మ పండుగ విశిష్టతను యావత్ ప్రపంచానికి తెలంగాణ ప్రజలు చాటుతున్నారు. విద్యార్థినులలో మన పండుగల గురించి అవగాహన కల్పించి, వారిలో మన సంస్కృతి యొక్క స్ఫూర్తిని నింపడం కోసం ఈ బతుకమ్మ సంబరాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసామన్నారు. అనంతరం ముగింపు సందర్భంగా వరప్రసాద వాయనాలిచ్చుకొని ఆత్మీయతను అనురాగాలను పంచుకున్నారు. తరువాత కొత్తపల్లి గ్రామంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేసి సాగనంపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరెస్పాండెంట్ వి.రవీందర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ గోళి శ్రీనివాస్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ వి.విజయలక్ష్మి, జి.చంద్రశేఖర్‌రెడ్డి, అధ్యాపక బృందం, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో

# ముందస్తు బతుకమ్మ సంబరాలు



**కరీం నగర్ టౌన్, ప్రభాత వార్త:** కట్టరాంపూర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో శుక్రవారం ముందస్తు బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటే విధంగా జరుపుకున్నారు. తంగేడు పువ్వు, గునుగు, గుమ్మడి పట్టుకుచ్చులు, బంతి పూవులు వంటి రకరకాల పూలతో విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు సృజనాత్మకంగా రకరకాల బతుకమ్మలను పేర్చారు. విద్యార్థినీలు, ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల మాతృమూర్తులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి పాఠశాల ఆవరణలో బతుకమ్మలను ఉంచి బతుకమ్మ పాటలతో, దాండియా, కోలాటాలతో ఆనందోత్సాహాల మధ్య బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్, పూలనే దేవతగా భావించి పూజించే మన సంస్కృతి ఎంతో గొప్పదని, బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. అలాగే పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు, తల్లిదండ్రులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతికుమార్, ప్రిన్సిపాల్ అర్చన, డైరెక్టర్ దశరథం, శివకుమార్, విద్యార్థులు, ఆధ్యాపక బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శిగా సుదర్శనం

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** స్థానిక ఎంఆర్సీ ఆవరణలో జరిగిన ప్రత్యేక సమావేశంలో కరీంనగర్ జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ప్రధాన కార్యదర్శి గామానకొండూర్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న నలుమాసు సుదర్శనం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర కమిటీ సూచన మేరకు జిల్లా కమిటీలో పదవులను భర్తీ చేయడం జరిగింది, సుదర్శనం గతంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అధ్యక్షునిగా పనిచేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు విడప్ శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు రాజా భాను చంద్ర ప్రకాష్, ప్రత్యేక అతిథిగా చెరుకు ప్రద్యుమ్నకుమార్‌లు హాజరయ్యారు. సుదర్శనం ఎంపిక పట్ల పలు జిల్లాల అధ్యక్ష కార్యదర్శులు, ప్రధానోపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. సుదర్శనం మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉన్నత పాఠశాలలో ప్రవేశపెట్టిన ఉన్నతి కార్యక్రమాన్ని మా ప్రధానోపాధ్యాయులు అందరూ పటిష్టంగా అమలుపరిచేటట్లు చేస్తూ, విద్యా ప్రమాణాలు పెంపొందించుటకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. జిల్లా కమిటీ సభ్యులు ఇటీవల కాలంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల బదిలీల్లో రాష్ట్ర అధ్యక్షులు రాజా భాను చంద్ర ప్రకాష్ చేసిన కృషిని అభినందిస్తూ సన్మానించారు.

# విద్యానగర్‌లో నవరాత్రి ఉత్సవాలు

**కరీంనగర్ కల్చరల్ ప్రభాతవార్త:** కరీంనగర్ నగరంలోని విద్యానగర్ ప్యారిస్ లేన్‌లో శనివారం నుంచి 24వ తేదీ వరకు బతుకమ్మ, దసరా నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతుందని కోట సతీష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కోట సతీష్‌కుమార్ మాట్లాడుతూ.. బతుకమ్మ వేడుకలు, పోటీలలో నగరవాసులు ఎవరైన పాల్గొనవచ్చున్నారు. కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు ఒక వినూత్న పద్ధతిలో పోటీలు జరుపబడతాయన్నారు. బతుకమ్మ సంబరాలలో ప్రతిరోజు విజేతలకు బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# ఘనంగా బీఎస్ఎన్ఎల్ వ్యవస్థాపక దినోత్సవ ప్రతిభా పాటవ పోటీలలో ప్రథమ స్థానం

**కరీంనగర్ రూరల్, ప్రభాతవార్త:** అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి, దినేష్, డిజిఎం, ఇతర అతిథులతో కలిసి కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో బిఎస్ఎన్ఎల్ వ్యవస్థాపక దినోత్సవ ప్రతిభా పాటవ పోటీల విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు విద్యతోపాటు పలు పోటీ పరీక్షల నుంచి విస్తృతంగా అవగాహన కల్పించాలని, దాని ఆధారంగానే సమాచారం ఇవ్వాలని, అంశాలను విభజించాలని అన్నారు. బిఎస్ఎన్ఎల్ చాలా పురాతనమైన సంస్థ అని, కేంద్ర ప్రభుత్వం మార్గదర్శకంలో నిర్వహింపబడుతున్న ఆదర్శనీయమైన సంస్థ అని గుర్తు చేసారు. విద్యార్థుల్లో దాగివున్న ప్రతిభను వెలికితీయటానికై, వారిలో ఉత్సాహం నింపడానికై వారు చేసే కృషి చాలా స్ఫూర్తిదాయకమని కొనియాడారు. వారు నిర్వహించిన జిల్లా స్థాయి చిత్రలేఖన పోటీలలో పాఠశాలకు చెందిన కే.సాద్వి 5వ తరగతి చాలా విశేష ప్రతిభను కనబర్చి 800పైగా విద్యార్థుల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నదని చెప్పారు. అదేవిధంగా పాఠశాలకు చెందిన ఎస్.అనన్య, ఎం.లిఖిత్, డి.చంద్రహాస్ తదితరుల విద్యార్థులకు ప్రశంస పత్రాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎన్ఎల్ ప్రతినిధులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఈనెల 15న బీసీల మహాసభను

# విజయవంతం చేయండి

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎర్ర సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈనెల 15న హైదరాబాద్ కాచిగూడలోని మున్నూరు కాపు భవన్ హాల్‌లో బీసీ మహాసభను నిర్వహిస్తున్నట్లు బీసీ సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ ఎంపీ ఆర్.కృష్ణయ్య హాజరవుతారని బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు దిడి మల్లేశం, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నర్సింగోజు శ్రీనివాస్ శుక్రవారం బీసీ సంఘం ఆఫీసులో ఏర్పాటు చేసిన సమావేశంలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో బీసీలకు 50 శాతం టికెట్లను కేటాయించాలని వివిధ రాజకీయ పార్టీలను డిమాండ్ చేశారు. 15న జరిగే బీసీల మహాసభను విజయవంతం చేయాలని, భారీగా తరలిరావాలని, కుల సంఘాలు, అన్ని రాజకీయ పార్టీలకతీతంగా మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చిగుర్ల శ్రీనివాస్, యువజన సంఘం నగర అధ్యక్షులు అనుమాస నితిన్, ఉపాధ్యక్షులు రావుల రాజు, సంక్షేమ సంఘం మండల ప్రెసిడెంట్ బొల్లం నరేందర్, సంఘం నాయకులు ఉమామహేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# నాకు ఒక్కసారి అవకాశమివ్వండి

వీణవంక, ప్రభాత వార్త:



రేపు జరగబోయే ఎన్నికల్లో అన్నాల్లార నాకు ఎమ్మెల్యేగా గెలిపేందుకు ఒక్కసారి అవకాశం ఇవ్వండని ఎమ్మెల్సీ, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి ప్రాధేయపడ్డారు. శుక్రవారం వీణవంక మండలంలోని రెడ్డిపల్లి, శ్రీరాముల పేట, కొండపాక, పోతిరెడ్డిపల్లి, హిమ్మత్ నగర్ గ్రామాల్లో బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్సీ మాట్లాడుతూ కేసీఆర్ రైతు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత విద్యుత్, రెండు పంటలకు సాగు నీరు, పెట్టుబడి సహాయం కోసం రైతుబంధు, ఆకస్మాత్తుగా రైతు చనిపోతే కుటుంబాన్ని ఆదుకోవడానికి రైతుభీమా, రైతు రుణమాఫీ, పెండింటి ఆడబిడ్డల వివాహాలకు మేనమామ వలే కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు ఆసరా పెన్షన్లు, దళిత బంధు, బిసి బంధు లాంటి పథకాలను అందించి దేశంలో ఏ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు అందిస్తూ ఆదర్శంగా నిలిచాడని అన్నారు. మూడోసారి సిఎంగా కేసీఆర్ కాబోతున్నాడని, ఈ కార్యక్రమంలో ఎంపిపి ముసిపట్ల రేణుక తిరుపతి రెడ్డి, జడ్పిటిసి వనమాల సాధవ రెడ్డి, సీనియర్ నాయకుడు పరిపాటి రవీందర్ రెడ్డి, సర్పంచులు పోతుల నర్సయ్య, ఆవాళ అరుంధతి గిరిబాబు, అనూష సతీష్, అంగిడి రాధ, ఎంపిటిసి నల్ల మమత తిరుపతి రెడ్డి, ఉప సర్పంచ్ రాజ్ కుమార్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ వ్యర్థాలతో జీవ ఇంధనం బయోమాస్ తయారు

జమ్మికుంట, ప్రభాత వార్త:

వ్యవసాయ వ్యర్థాలతో జీవ ఇంధనం బయోమాస్ తయారు చేయవచ్చునని నాగపూర్ ఎన్‌పిటిఐ డైరెక్టర్ సురేందర్ కుమార్ అన్నారు. శుక్రవారం కృషి విజ్ఞాన కేంద్రం జమ్మికుంట వారి ఆధ్వర్యంలో జాతీయ విద్యుత్ శక్తి శిక్షణ సంస్థ నాగపూర్ వారి సౌజన్యంతో వ్యవసాయ వ్యర్థాల నుండి జీవ ఇంధనం బయోమాస్ తయారీపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగపూర్ ఎన్‌పిటిఐ డైరెక్టర్ సురేందర్ కుమార్ హాజరై మాట్లాడుతూ కాలుష్యరహిత వ్యవసాయ వ్యర్థాల నుండి బయోమాస్ తయారు చేయడం థర్మల్ పవర్ ప్లాంట్ లో బయోమాస్ ఉపయోగం గుర్చి వ్యవసాయ వ్యర్థాల అమ్మకం ద్వారా వచ్చే ఆదాయం గురించి వివరించారు. అదే విధంగా కెవికె ప్రధాన కార్యదర్శి పి. విజయ గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ వ్యర్థాలను తగలబెట్టడం వలన వచ్చే నష్టాలను వివరిస్తూ పంట అవశేషాలను గుళికల రూపంలోకి మార్చి పవర్ ప్లాంట్లలో ఆవిరి ద్వారా విద్యుత్ గా మార్చే ప్రత్యేకత వల్ల నేల ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు మంచి వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. కెవికె సీనియర్ శాస్త్రవేత్త హెడ్ డాక్టర్ ఎన్. వెంకటేశ్వర రావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.... వ్యవసాయ వ్యర్థాల నుండి బయోమాస్ తయారీ థర్మల్ పవర్ ప్లాంట్ లో



బయోమాస్ ఉపయోగంపై ఉన్న అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిఏటిటి శ్రీధర్, ఆత్మ పిడి ఎన్. ప్రియదర్శిని, కెవికె శాస్త్రవేత్తలు, రైతులు, మహిళా రైతులు, ఇన్‌పుట్ డీలర్లు, జిల్లాలోని వివిధ గ్రామాల రైతులు, సిబ్బంది 335 మంది పాల్గొన్నారు.

# ఆరు లక్షల స్వర్గ రథాన్ని గ్రామపంచాయతీకి అందజేసిన తౌటం సాంబమూర్తి

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన తౌటం సాంబమూర్తి (రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్) వారి భార్య భాగ్యలక్ష్మి జ్ఞాపకార్థం సుమారు 6లక్షల రూపాయల వ్యయంతో తయారు చేయించిన స్వర్గ రథాన్ని కమలాపూర్ గ్రామపంచాయతీకి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కట్కూరి విజయ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.... సాంబమూర్తి ఉదార భావం గర్వించదగ్గ విషయం అన్నారు. ఊరి బిడ్డగా, గ్రామానికి సేవ చేసేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. అనంతరం సాంబమూర్తిని శాలువాతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు పెండ్యాల రవీందర్ రెడ్డి, కమలాపూర్ పద్మశాలి మండల, పట్టణ శాఖ అధ్యక్షులు బొప్ప శివ శంకర్, బైరి దశరథం, ప్రధాన కార్యదర్శి పులికంటి రాజేందర్, పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకులు తవుటం రవీందర్, మెండు రమేష్, ఈటల సమ్మయ్య, మిట్టపల్లి ప్రభాకర్, గాజుల సతీష్, వెల్ది కుమార్, కనుకుట్ల శ్రీనివాస్, దేశం ఐలయ్య గౌడ్, సంపత్ కుమార్, తుమ్మ సాంబమూర్తి, సదానందం తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఎమ్మెల్యే ఈటల ఆర్థిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన గాజుల సారయ్య (52) గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామ నాయకుల ద్వారా సమాచారం అందుకున్న బిజెపి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నాయకులకు 5వేలు పంపించగా ఆయన ఆదేశానుసారం శుక్రవారం బిజెపి నేతలు ఐలవేని కుమార్, తిప్పని సమ్మయ్య, ఉడుత కుమార్, కొలిసెట్టి మొండయ్య, పైడిపల్లి శ్రీనివాస్, రాపర్తి సతీష్, ఒడెలు, సాయిలు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని ప్రగాఢ సానుభూతి తెలిపారు. కాగా 5వేల ఆర్థిక సాయం అందించారు.

# సైనికులకు ప్రభుత్వ కళాశాలలో సన్మానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



పూర్వ విద్యార్థులు భారత సైన్యంలో చేరి శిక్షణ పూర్తి చేసి పోస్టింగ్ పొందిన సందర్భంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైనికులను ఘనంగా సన్మా నించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీధర్ రావు ఆధ్వర్యంలోనిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ భక్తితో దేశ రక్షణ కోసం ఒక బృహత్తర కార్యక్రమంలో పాల్గొనడం అభినం దనీయమైన అంశమన్నారు.పూర్వ విద్యార్థులైన బండ శశి కుమార్, మానుపాటి వంశీ, కొల్లూరు అజయ్, ఈర్ల అభినయ్‌లను శాలువాతో సన్మానించి, విద్యార్థులంతా పూలమాలలతో వీర జవాన్లకు సెల్యూట్ చేసి అభినందించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సిహెచ్.ప్రభాకర్ సమాజసేవే దేశ సేవని అభినందించారు. విద్యార్థుల ఎదుగుదలకు అండగా నిలిచి స్పోర్ట్స్ ఇన్‌ఛార్జి కె.సునీల్ మాట్లాడుతూ క్రీడలు సైనిక నియామకాలతోపాటు దేశ సేవకు ఉపయోగపడుతున్నాయని అన్నారు. సీనియర్ అధ్యాపకులు మహారాజ్, లైబ్రేరియన్ హేమలత, అధ్యాపకులు గణేష్, హరికృష్ణ, రమేష్, రాజేందర్, రాజశేఖర్, అరుణ, మమత, వనిత, వంశీలతోపాటు విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



# ఘన్ముకుల నుండి 100 మంది బిఆర్ఎస్ లో చేరిక

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం ఘన్ముకుల గ్రామం నుండి అదే గ్రామానికి చెందిన మహిళలతో పాటు వడ్డెరలను కలుపుకుని 100 మంది ముదిరాజులు శుక్రవారం గ్రామ సర్పంచ్ సునీత మల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కాంతాల మల్లారెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ లో చేరేందుకు రాగా ప్రభుత్వ విప్, బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పాడి మాట్లాడుతూ.... ముదిరాజుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# శ్రీ సరస్వతి శిశు మందిర్ స్వర్ణోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రిక విడుదల

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ స్వర్ణోత్స వ వేడుకల ఆహ్వాన పత్రిక నఉ మాజీ మున్సిపల్ చైర్మన్ పాఠశాల ప్రబంధకారి అధ్యక్షులఉ శీలం శ్రీనివాస్ చేతుల మీదుగా విడుదల చేశారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ సరస్వతి శిశుమందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల స్థాపించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో శిశు మందిర్ కమిటీ సభ్యులు, పూర్వ విద్యార్థులు ఆధ్వర్యంలో స్వర్ణ జయంతి సంబరాలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రబంధకారి అధ్యక్షులు శీలం శ్రీనివాస్ అన్నారు. విద్యాసంస్థ 50 సంవత్సరాలు పూర్తి చేసుకుని అనేక ఒడిదుడుకులను ఓర్చుకుని, జమ్మికుంట చరిత్రలో అగ్రగామిగా నిలిచిన సంస్థ శ్రీ సరస్వతి శిశు మందిర్ అని అలాంటి సంస్థ స్వర్ణ జయంతి భవనం నిర్మించుకుని సంబరాలు చేసుకున్న తరుణంలో విద్యాభిమానులు, పూర్వ ఆచార్యులు, పూర్వ విద్యార్థులు, పూర్వ కమిటీ సభ్యులు, జమ్మికుంట పుర ప్రముఖులు అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆహ్వాన పత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్ష కార్యదర్శులు శ్రీ ఆవాల రాజారెడ్డి, ఆకుల రాజేందర్, ఆవాసం ప్రధానాచారి పొలసాని సుధాకర్ రావు, కమిటీ సభ్యులు గుండా తిరుపతయ్య, బాదం రమేష్, మామిడి ఐలయ్య, బచ్చు శివన్నలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న సొమ్ము స్వాధీనం

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన నుంచి అప్రమత్తమైన పోలీసులు వాహనాలపై ప్రత్యేక నిఘా పెంచారు. ప్రతీ వాహనాన్ని అనువనువు గాలించి అక్రమ సొమ్మును స్వాధీనం చేసుకుంటున్నారు. మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో శుక్రవారం రోజున పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తూ టీవీఎస్ చాంప్ బైక్‌ను పట్టుకున్నారు. ఎస్ఐ యాసిర్ అరాఫత్ తెలిపిన వివరాల ప్రకారం రాజేశ్వర్ అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా అనుమానం వచ్చి సోదాలు నిర్వహిస్తే అతని దగ్గర 8,94,233 రూపాయల సొమ్ము ఉందని, సదరు ఈ డబ్బును ఎలాంటి అనుమతి పత్రాలులేకుండా తరలిస్తుండగా పట్టుకుని ఆ సొమ్ము స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

# రామగుండం సీటును ఐఎన్‌టియుసికి కేటాయించాలని డిమాండ్

**- ఉదయ్‌పూర్ తీర్మానాన్ని**

**అమలులోకి తేవాలి**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ టికెట్‌ను ఐఎన్‌టియుసి కార్మిక సంఘానికి కేటాయించాలని ఐఎన్‌టియుసి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్ శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, నాయకులు గుమ్మడి కుమారస్వామి, ఎస్.నర్సింహా రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, ధర్మపురి, కచ్చకాయల సదానందం, ఎల్లెం క్రిష్ణ తదితరులు మాటా ్డారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే నేతృత్వంలో ఐఎన్‌టియుసి ప్రాబల్యం కలిగిన చోట ఆయా వర్గాలకు సీట్లు కేటాయించాలని తీర్మాణించారని, ఆ తీర్మాణం ప్రకారం సింగరేణి కాలరీస్‌లో ప్రాబల్యం కలిగిన ఐఎన్‌టియుసికి సీటు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఉదయ్‌పూర్‌లో రాజ్య సభలో గానీ, కౌన్సెల్‌లో గానీ, లోక్ సభ, అసెంబ్లీలకు సీట్లు కేటాయించాలన్న తీర్మాణాన్ని నాయకులు అమలులోకి తేవడం లేదని వారు విమర్శించారు. ఇలాంటి పరిణామాలు జరిగితే రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీనే బాధ్యత వహించాలని వారు హెచ్చరించారు.

# సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ధర్నా

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 2 జిఎం కార్యాలయం ముందు ఎఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. అండర్ గ్రౌండ్‌లో పని చేసే టెక్నిషియన్స్, ఇఅండ్ఎం సూపర్ వైజర్స్, మైనింగ్ స్టాఫ్, ఓపెన్ కాస్టలలో పని చేసే ఇపి ఆపరేటర్లు మెడికల్ అన్‌ఫిట్ అయితే సర్ఫేస్‌లో సూటబుల్ జాబ్ ఇవ్వాలని డిమాండ్‌తో నాయకులు ధర్నా నిర్వహించి, యాజమాన్యానికి వినతి పత్రాన్ని సమర్పించారు. వెంటనే అండర్ గ్రౌండ్‌లో పని చేసే టెక్నిషియన్స్, ఇఅండ్ఎం సూపర్ వైజర్స్, మైనింగ్ స్టాఫ్, ఓపెన్ కాస్టలలో పని చేసే ఇపి ఆపరేటర్లకు న్యాయం చేయాలని, లేకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎల్.ప్రకాష్, రాజారత్నం, జిగురు రవీందర్, అన్నారావు, గౌతం గోవర్ధన్, శ్యాంసన్, సాంబ శివ రావు, బొట్ల సంపత్, మామిడి మహేందర్, సెగ్గెం శంకర్, బొంతల రాజు, రాజసాగర్, పూసాల సంపత్, అల్లి రమేష్, టి.కనకయ్య, కె.కుమారస్వామి, భార్గవ్, పండిట్ బాబు తదితరులున్నారు.



# బిజెపి నుంచి ఎవరూ పోలేదు

**- జిల్లా అధ్యక్షుడు రావుల రాజేందర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పారిశ్రామిక ప్రాంతానికి చెందిన బిజెపి నాయకుడు సోమారపు సత్యనారాయణ పార్టీకి రాజీనామా చేయడంతో పార్టీ ఖాళీ అయిందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ స్పష్టం చేశారు. ఆయన ఈ మేరకు గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. సోమారపు సత్యనారాయణతో వచ్చిన వారు మాత్రమే మళ్లీ ఆయనతో పోయారని, బిజెపికి చెందిన సీనియర్ కార్యకర్తలు కానీ, మరెవరూ కూడా పార్టీ నుంచి బయటకు వెళ్లలేదని ఆయన తెలిపారు. ఇటీవల నరేంద్ర మోడీ విశ్వ కర్మ కులాలకు ప్రకటించిన ప్రత్యేక లోన్ ప్రకటించడం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ ప్రభుత్వం వస్తే బిజెపి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో సింగరేణి సంస్థను ఎలాంటి ప్రైవేట్ పరం కాకుండా మరింత అభివృద్ధి చేస్తుందని ఆయన తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో గుండబోయిన లక్ష్మణ్ యాదవ్, గాండ్ల ధర్మపురి, మామిడి రాజేష్, రాచకొండ కోటేశ్వర్లు, బూడిద రమేష్, మామిడి సంపత్, చింతకాని చంద్రశేఖర్, బూడిద సురేష్ తదితరులున్నారు.

# చందుర్తి బీట్ ఆఫీసర్‌గా రాజశేఖర్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి బీట్ ఆఫీసర్‌గా చేకూటి రాజశేఖర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టా రు. మరిమడ్ల బీట్ ఆఫీసర్‌గా పని చేసి న రాజశేఖర్‌ను చం దుర్తికి బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చే యగా, బాధ్యతలు చేపట్టారు. చందుర్తి ఇన్‌ఛార్జి బీట్ ఆఫీసర్‌గా ఉన్న బాల కృష్ణ స్థానంలో రాజశేఖర్ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా బీట్ ఆఫీసర్ రాజశేఖర్ మాట్లాడుతూ అక్రమ కలప రవాణాపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. అక్రమ కలప రవాణా చేస్తే సమాచారం అందించాలని అన్నారు.

# కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



సింగరేణి ఓసిపి 1 సైట్ ఆఫీస్‌లో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్య లను వెంటనే పరిష్కరించాలని టిబిజికెఎస్ ఆర్జీ 3, ఎపిఎ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్య డిమాండ్ చేశారు. ఓసిపి 1 ఫిట్ సెక్రటరీ వేగళం మల్లయ్య ఆధ్వర్యంలో ఈ మేరకు గురువారం ఆయన ఓసిపి 1 సైట్ ఆఫీస్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు, ఇపి ఆపరేటర్లు సమస్యలపై ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. ఆర్జీ 3 డివిజన్‌లో సి గ్రేడ్ పూర్తి టైం అయిపోయి సంవత్సరమైనా కూడా ప్రమోషన్ ఇబ్బం దులకు గురి చేస్తున్నారని, ఇతర డివిజన్లలో ఇచ్చారని, ఈ డివిజన్‌లోనే మాకు అన్యాయం జరిగిందని ఆయన దృష్టికి తీసుకెళ్లారు. సమస్యను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి యాజమాన్యంను ఒప్పించి పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన వారికి హామీ ఇచ్చారు. ఆకార్యక్రమంలో నాయకులు నరవెద్ది రవీందర్, వెంకట్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సంపత్ రెడ్డి, జగదీష్, కొండల్ రెడ్డి, స్వామి, రాపల్లి వేణు, వెగ్గె రవీందర్, విజేందర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, ఇబ్రహీం, సురేష్, ఆకునూరి బాలంకూస్ తదితరులున్నారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్‌ఎస్ మండల అధ్యక్షుని పరామర్శ

**ముత్తారం, ప్రభాతవార్త.**

ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మార్త రాజమల్లు, నీరటి అశోకేలు ఇటీవల మరణించగా, వారి కుటుంబాలను బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. మృతుల చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలను ఓదార్చి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్ తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్ మద్దెల దేవాకర్, సింగల్ విండో వైస్ ఛైర్మన్ పోతిపెద్ది రమణారెడ్డి, వార్డు మెంబర్లు తాండ్ర నర్సమ్మ మధూకర్, బోగం మల్లీశ్వరి శ్రీను, సోమిడి శ్రీనివాస్, గ్రామ అధ్యక్షులు నిమ్మతి రమేష్, ఉపాధ్యక్షులు మేరుగు రమేష్, మాజీ సింగల్ విండో వైస్ ఛైర్మన్ గట్టు రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి దేవేంద్ర శ్రీనివాస్, మండల యూత్ అధ్యక్షుడు రాగుల సతీష్, గ్రామ యూత్ అధ్యక్షుడు కలవేన సంతోష్, ఒడ్నాల రవి, దామ మల్లేష్ తదితరులున్నారు.




# విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేష్**

చందుర్తి, ప్రభాతవార్త.



కేంద్ర ప్రభుత్వం నిరుపేదల కోసం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రం మహేష్ అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఆయన ఈ పథకంపై యువతకు అవగాహన కల్పించారు. చందుర్తి, మల్యాల గ్రామాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన విశ్వ కర్మ యోజన పథకానికి దరఖాస్తులు చేయించి, ప్రజలకు ఆ పథకం పట్ల అవగాహన కల్పించారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా బిజెపి నాయకులు మహేష్‌ను సన్మానించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ బిజెపి మల్యాల నాయకులు పత్తిపాక శ్రీనివాస్‌ను ఈ సందర్భంగా పరామర్శించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మార్త సత్తయ్య, జిల్లా ఉపాధ్యక్షులు సిరికొండ శ్రీనివాస్, మండల అధ్యక్షులు పొంచెట్టి రాకేష్, కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు పేరుక నాగరాజు, లోకోజు సతీష్, పొంచెట్టి అంజయ్య తదితరులున్నారు.

# సరస్వతీ విద్యానికేతన్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం మండపల్లి గ్రామంలోని సరస్వతీ విద్యానికేతన్ హైస్కూల్‌లో కరస్పాండెంట్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు బతుకమ్మలను తీరొక్క పూలతో పేర్చి ఆట పాటలతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులున్నారు.

# కాంగ్రెస్ గ్యారెంటీలపై ప్రచారం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీ లపై రామగుండం కార్పొరేషన్ 17వ డివిజన్‌లో ఇంటింటి కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు కిషన్ నాయక్, ఇన్‌ఛార్జి అనుమ రాములు ఆధ్వర్యంలో శుక్ర వారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎస్‌కె.అక్బర్ అలీ ప్రజలకు కాంగ్రెస్ గ్యా రెంటీలపై అవగాహన కల్పించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకు రావాలని, కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన తెలిపారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండేటి రాజేష్, సీనియర్ నాయకుడు ఐరేటి సంపత్ రెడ్డి, బిసి సెల్ అధ్య క్షులు తిరుపతి, పోగుల వీరారెడ్డి, మెరుగు రాజేశం, ఊదరి నరేష్, మహే ష్, అనిత, సిగిరి సమ్మయ్య, శంకర్, కిరణ్, సంతోష్ తదితరులున్నారు.

# అభివృద్ధి చేసేటోన్ని మరవకుండా మరోసారి దీవించండి

మల్యాల, ప్రభాత వార్త:



బిఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని, అందుబాటులోఉండి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఎవరికి ఏ ఆపద వచ్చిన ముందుండి వారికి అండగా నిలుస్తున్న తనకు మరోసారి దీవించి ఆశీర్వదించాలని చొప్ప దండి సిట్టింగ్ ఎమ్మెల్యే సుంకె రవి శంకర్ అన్నారు. శుక్రవారం మల్యాల మండలం మేడంపల్లి, మానాల, తక్కలపల్లి, లంబాడి పల్లి, తాటిపల్లి, సర్వపూర్, గుడిపేట గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి పలకరించారు. 60 ఏళ్ళల్లో కాంగ్రెస్ పార్టీ చేసింది ఏమి లేదని, ప్రపంచంలోనే కొండగట్టు అంజన్న దేవాల యాన్ని అద్భుతంగా తీర్చిదిద్దుతామని ఆయన అన్నారు. పార్టీలకతీతంగా ప్రభుత్వ పథకాలను అందిస్తున్నది బిఆర్ఎస్ ప్రభుత్వం ఒక్కటేన న్నారు. చొప్పదండి నియోజకవర్గంలో గతంలో స్థానికేతరులు ఎమ్మెల్యేగా గెలిచి అభివృద్ధి చేయలేకపోయారని, తాను ఈ గడ్డపై పుట్టిన వాడిని తనను ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రామ్ మోహన్ రావు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు సుదర్శన్, సింగిల్ విండో చైర్మన్ రామలింగా రెడ్డి, టిఆర్ఎస్ అధ్యక్షులు శ్రీనివాస్ తో పాటు సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి సైకిల్ బహుకరించిన చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు

చిగురుమామిడి, ప్రభాతవార్త



గాగిరెడ్డిపల్లి ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుచున్న ఓ విద్యార్థిని ప్రతి రోజు పాఠశాలకు తమ ఇంటి వద్ద నుండి మూడు కిలోమీటర్ల దూరం నడిచి రావడం గమనించిన పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ మంద శ్రీనివాస్ సదరు విద్యార్థికి ఏదైనా సాయం అందించాలని తలచి, తన మిత్రులకు తెలిసిన వారికి సమాచారం అందించి తన మొబై_ల్‌లో వాట్సప్ స్టాటస్ కూడా పెట్టుకున్నాడు. దీనికి స్పందించిన బొట్ల పురుషోత్తం చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు బొట్ల సతీష్ తన తండ్రిగారి జ్ఞాపకార్థం సదరు విద్యార్థి కూన శివానికి తన స్వంత ఖర్చులతో సైకిల్ కొనుగోలు చేసి తెప్పించి గ్రామస్థుల సమక్షంలో సైకిల్‌ను విద్యార్థికి అందజేశారు. విద్యార్థితో బాటు, తల్లిదండ్రులు, గ్రామస్థులు బొట్ల సతీష్‌ను ఈ సందర్భంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామారావు, మధు, రవీంధర్‌రెడ్డి, కుమార్, సురేష్, రాజయ్య, రాజ బహదూర్, వెంకటయ్య, రవి తిరుపతి, ఎల్లయ్య, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పరికరాలు వ్యవసాయ రంగానికి మేలు

### - డ్రోన్ స్ప్రేయర్లతో సస్యరక్షణ మరింత సులభం

పెంబి, ప్రభాతవార్త :

మారుతున్న కాలంతో పాటు వ్యవసాయ రంగంలో వస్తున్న నూతన శాస్త్ర సాంకేతికతను రైతులు ఎప్పటికప్పుడు అందింపుచ్చుకుని వ్యవసాయాన్ని సులభతరంగా మలచుకోవాలని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. శుక్రవారం రోజున సిఆర్‌డి ఫౌండేషన్, కిసాన్ లింక్ డ్రోన్ కంపెనీ వారితో కలిసి మండల కేంద్రంలో ట్రోన్ టెక్నాలజీ, ట్రాక్టర్ మౌంటెడ్ బూమ్ స్ప్రేయర్ల గురించి రైతులకు అవగాహన కల్పించారు. సాదారణంగా ఒక వ్యక్తి ఒక రోజులో ఒకటి నుంచి రెండు ఎకరాలు మాత్రమే స్ప్రే చేయగలిగితే అదే డ్రోన్ సహాయంతో ఒకే వ్యక్తి ఒక రోజులో సుమారు 20 ఎకరాలు స్ప్రే చేయగలడని వివరించారు. డ్రోన్‌తో పిచికారి వల్ల పురుగు మందుల ఖర్చు తగ్గడమే కాకుండా రైతుకి నీళ్ల మోసే శ్రమ, సమయం ఆదా అవుతుందని తెలిపారు. కిసాన్ లింక్ వారు ఎకరా పంటపై పిచికారీ చేయడానికి రూ.400 ఛార్జ్ చేస్తుండగా రైతుల్లో డ్రోన్ వినియోగంపై అవగాహన పెంచే ఉద్దేశంతో రిలయన్స్ ఫౌండేషన్ నిర్మల్ మండల పరిధిలో 100 ఎకరాల్లో డ్రోన్ పిచికారీ పై ఎకరాకు రూ.100 చొప్పున ఖర్చు భరించడానికి ముందుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ క్షేత్ర ప్రతినిధిని శ్రీకాంత్, రైతులు శంకర్‌రెడ్డి, ఉత్తమ్, ప్రేమ్ సింగ్, రవి, కిసాన్ లింక్ ప్రతినిధిలు ఉన్నారు.

## మానవత్వం చాటుకున్న దిశా ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల భూమేష్

సారంగాపూర్, ప్రభాతవార్త :



సారంగాపూర్ మండల కేంద్రానికి చెందిన సామల భూమేష్ తన బంధువుల ఆరోగ్యం బాగాలేక నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ డాక్టర్ వద్ద చూయించుకుని తిరుగు ప్రయాణం అతని కారులో పర్సు దొరికింది. పర్సులో వారి అడ్రస్ తెలియగా నిజామాబాద్ ఎస్‌కె అలీమ్ అని తెలిసింది. భూమేష్ అందుబాటులో లేకపోవడం వలన తన మిత్రుడైన దిశా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు దరువు భోజన్న తెలుపగా నిర్మల్ ప్రభుత్వ ఏరియా హాస్పిటల్‌లో బాధితులకు పర్సు అందజేయడం జరిగింది. పర్సులో డబ్బులు 2060 రూపాయలు ఇంటి తాళాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో నిర్మల్ టౌన్ కానిస్టేబుల్ వినోద్ కుమార్ బాధితులు ఉన్నారు.

## కారులో 30 వేల అక్రమ మద్యం పట్టివేత

సారంగాపూర్, ప్రభాతవార్త :



కారులో అక్రమంగా మద్యం ఉండడంతో సుమారు 30 వేల రూపాయల విలువైన మద్యాన్ని శుక్రవారం ఉదయం పట్టుకున్నట్లు సారంగాపూర్ ఎస్సై కృష్ణ సాగర్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలో మలక్ చించోలి వద్ద కారులో అక్రమంగా మధ్యం సీసాలను పెట్టి ప్రజలకు అధిక ధరలకు అమ్ముకుంటూ డబ్బులు సంపాదిస్తున్నాడు. ఎన్నికల కోడ్ వచ్చిన నేపథ్యంలో వైన్స్ నుంచి కారులో తీసుకువెళ్తున్నప్పుడు రైడ్ చేసి మద్యం బాటిళ్లు సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. సారంగాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఏ గ్రామంలో నైనా బెల్ట్ షాపుల పేరిట అక్రమంగా మధ్యం విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటూ కేసు నమోదు చేస్తామని ఎస్సై కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

## నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా ఆశిష్ సంగ్వాన్

నిర్మల్ కలెక్టరేట్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లా నూతన కలెక్టర్‌గా ఆశిష్ సంగ్వాన్ నియమితులైనట్లు సీఎస్ శాంతికుమారి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇక్కడ పనిచేసిన కలెక్టర్ కార్నాటి వరుణ్‌రెడ్డి బదిలీపై వెళ్లారు.

# చొప్పదండి వార్త



## దేవంపల్లి జోనల్‌స్థాయి క్రీడాపోటీలు ప్రారంభం

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని దేవంపల్లి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో 9వ జోనల్‌స్థాయి క్రీడాపోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి గురుకుల పాఠశాల చీఫ్ అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ జార్జివర్కి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోనల్‌స్థాయి క్రీడాపోటీల్లో అండర్ 14, అండర్ 17, అండర్ 19విభాగాలలో కబడ్డీ, కోకో, వాలీబాల్ చెస్, క్యారమ్స్, అథ్లెటిక్స్ పోటీలు జరగనున్నాయని, దేవంపల్లి గురుకుల పాఠశాలలో నిర్వహించే తొమ్మిదవ జోనల్ స్థాయి క్రీడా పోటీలు నేటినుండి ఈనెల 16వరకు కొనసాగుతాయని తెలిపారు. ఈ క్రీడాపోటీలో ఆరు జిల్లాల నుండి 14గురుకుల పాఠశాలలకు చెందిన 1200మంది క్రీడాకారులు పోటీలో పాల్గొనున్నట్లు తెలిపారు. క్రీడాకారులు పోటీలలో ప్రతిభను కనబరిచి పాఠశాలకు మంచిపేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌రెడ్డి, వెల్ది డాక్టర్ బియబాని, వ్యాయమ ఉపాధ్యాయులు వీరేశం, ఇషాక్, నిరంజన్, శివప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన తహశీల్దార్ యాకన్న

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలంలోని తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు తహశీల్దార్ యాకన్న శుక్రవారం చెక్కులు పంపిణీ చేశారు. ఎన్నికల నియామవళి వెలువడడంతో 99 మంది లబ్ధిదారులకు గాను 98 కళ్యాణ లక్ష్మి, 1 షాదీ ముబారక్ పథకానికి సంబంధించిన చెక్కులను లబ్ధిదారులకు తహశీల్దార్ బి. యాకన్న అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ అనిల్ కుమార్, ఆర్ఐ రాజేందర్, జూనియర్ అసిస్టెంట్ అనిల్ పాల్గొన్నారు.

## విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిస కావద్దు

చిగురుమామిడి, ప్రభాతవార్త

చిగురుమామిడి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం రోజున ఏర్పాటుచేసిన ఇంటర్ విద్యార్థుల వెల్కమ్ పార్టీలో ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి జి జగన్మోహన్‌రెడ్డి, ఎస్సై బండి రాజేష్‌లు పాల్గొన్నారు. వీరు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు, మొబైల్ ఫోన్లకు, ఇంటర్నెట్‌కు బానిసలు కావద్దని, విద్యార్థి దశలో మంచి అలవాట్లు చేసుకోవాలని, శ్రద్ధగా చదువుకొని కళాశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ ఇల్లందుల సంపత్‌కుమార్, అధ్యాపకులు జనార్ధన్, రవికుమార్, గోవర్ధన్‌రెడ్డి, మహేందర్, అనిత, మమత, లైబ్రరీ శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

**– వేములవాడ పట్టణం 2, 3, 9, 10 వార్డుల నుంచి 200 మంది యువకులు కాంగ్రెస్‌లో చేరిక**

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ పట్టణం 2, 3, 9, 10 వార్డుల నుంచి యువకులు శుక్రవారం చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, సంఘ స్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో యువకులు మూల కిషోర్, సూగురి సుధాకర్, గుర్రం తిరుపతి, పిట్టల గంగాధర్, చర్ల బాలు ఉన్నారు. వారి నాయకత్వంలో మరో 200 మంది కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ శుక్రవారం పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చి 9 ఏళ్లు గడిచిన నిరుద్యోగ యువకులకు నిరుద్యోగ భృతి ఇవ్వలేదని, యువతను మోసం చేసి గద్దెనెక్కిన బిఆర్ఎస్ పార్టీకి తగిన రీతిలో ప్రజలందరూ బుద్ధి చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నిరుద్యోగులను అన్ని రంగాలలో ఆదుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ వైపు



చూస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని, మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని వేడుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకట స్వామి, నాయకులు చిలుక రమేష్, రంగ స్వామి యాదవ్, కూరగాయల కొమురయ్య, కనికరపు రాకేష్, అరుణ్ తేజ చారి, ఖమ్మం గణేష్, నాగుల రాము గౌడ్, లింగంపల్లి కిరణ్, మ్రరిపల్లి రాజు, మండే రాజు తదితరులున్నారు.

# తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా పేలపూడి బాలకృష్ణ

హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 13:

తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా హాలియా, నిడమనూరు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ, హాలియా మున్సిపాలిటీ పరిధిలోని దివ్యశ్రీ రైస్‌ఇండస్ట్రీస్ మేనేజింగ్ పార్టనర్ అయిన పేలపూడి బాలకృష్ణ నియమితులయ్యారు. శుక్రవారం సూర్యాపేటలో నిర్వ హించిన ఉమ్మడి నల్లగొండ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్ తెలంగాణ రాష్ట్ర రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ ప్రచార కార్యదర్శిగా పేలపూడి బాలకృష్ణను నియమిస్తున్నట్లు ప్రకటించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అప్పగించిన బాధ్యతను నేరవేరుస్తానని మిల్లర్లకు ఎప్పట కప్పుడు సమాచారం అందజేస్తానన్నారు. తన నియామాకానికి సహాకిరంచిన రాష్ట్ర అధ్యక్షులు గంపా నాగేందర్, జిల్లా అధ్యక్షులు చిట్టిపోలు యాదగిరి, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని అధ్యక్ష, కార్యదర్శులు , కార్యవర్గ



సభ్యులందరికి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈసందర్భంగా బాలకృష్ణను రాష్ట్ర బాధ్యులు కర్నాటి రమేష్, రేపాల మధుసూదన్, జిల్లా బాధ్యులు చిట్టిపోలు యాదగిరి, సోమ నర్సయ్య, నాగభూషనం, గౌరు శ్రీనివాస్, రేపాల భద్రాద్రి, మహేందర్, నారాయణ, ఇంద్రసేనారెడ్డి, సూర్య నారాయణ, హనుమంతు, కేశవరెడ్డి, వెంకన్న, శ్రావణ్‌కుమార్, వెంకట రమణ చౌదరి, సంతోష్‌రెడ్డి, విశ్వనాథం, ఈదయ్య, బుచ్చయ్య, సంతోష్ తదితరులు అభినందించారు.

# భువనగిరి కాంగ్రెస్ టికెట్ బిసిలకే కేటాయించాలి

బీబీనగర్, అక్టోబర్ 13 పభాతవార్త

భువనగిరి అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ టికెట్‌ను బిసి వర్గాలకే కేటాయింపు చేయాలని కాంగ్రెస్ పార్టీ నియోజవకర్గ ఇంచార్జీ పంజాల రామాంజనేయులు గౌడ్, పచ్చిమట్ల శివరాజ్‌గౌడ్‌లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో వారు విలేకర్లతో మాట్లాడుతూ భువనగిరి నియోజక వర్గంలో ఈ సారి కాంగ్రెస్ జెండా ఎగురాలంటే ఖచ్చితంగా బీసీలకే పార్టీ టికెట్ ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. నియొజవకర్గంలోని బీసీ నాయకులతో పాటు జిట్టా బాలక్రిష్ణారెడ్డి సైతం బీసీలకు టికెట్ కేటాయింపు చేయాలని కోరుతున్నట్లు వారు తెలిపారు. ఒకవేళ బీసీలకు ఇవ్వలేని పక్షంలో జిట్టా బాలక్రిష్ణారెడ్డికి టికెట్ కేటాయించాంచాలని పార్టీకి కోరనున్నట్లు తెలిపారు. కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి బిసి నాయకులను దూరం చేసుకుంటున్నారని ఆరోపించారు. పార్టీ స్టార్ క్యాంపెయిన్ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కాంగ్రెస్ టికెట్ బీసీలకు కేటాయించాలని కోరడంతో పార్టీ వీడి తిరిగి రెండు నెలల్లోనే కాంగ్రెస్‌లోకి తిరిగి వచ్చిన అనిల్‌కుమార్‌రెడ్డి ఒంటెద్దు పోకడతో పార్టీకి తీవ్ర నష్టం ఏర్పడుతుందన్నారు. అనిల్‌కుమార్‌రెడ్డి రాజకీయ



పరిపక్వత లేని వ్యక్తి అన్నారు. అనిల్ ప్రతికా ముఖంగా అధిష్టానం బీసీలకు టికెట్ కేటాయిస్తే తన పూర్తి మద్దతు ఉంటుందని ఎక్కడా తెలపడం లేదని, వెంటనే దీనిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15న భువనగిరిలో జరిగే బిసి గర్జన విజయభేరి సభతో బిసిలతో పాటు ఓసిలు పాల్గొని పార్టీ అధిష్టానానికి బిసి అభ్యర్థులకు పార్టీ టికెట్ కేటాయించాలని తెలుపనున్నట్లు తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి పైళ్ల శేఖర్‌రెడ్డితోనే పోటీ ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ సారి భువనగిరి నియోజవకర్గంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయ మన్నారు. ఈ నెల 15న నిర్వహించే బిసి విజయభేరి సభ అనంతరం 17 నుంచి వలిగొండ మండలం నుంచి ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాల ద్వారా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకం వివరించు కుంటూ ప్రచారంలో వెల్లనున్నట్లు వారు తెలిపారు. జిట్టా బాలక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధిష్టానం బీసీలకు భువనగిరి టికెట్ కేటాయిస్తే తన సహకారం ఉంటుందని తెలిపారు. అని ్న వర్గాల మద్దతు బిసి గర్జన విజయభేరి సభలో ప్రకటించనున్నట్లు తెలిపారు. అధిష్టానం ఎవ్వరికి టికెట్ కేటాయించినా కలిసి కట్టుగా పనిచేసి రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు తగిన బుద్ది చెప్పడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పోత్నాక్ ప్రమోద్‌కుమార్, వలిగొండ జెడ్పీటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి, వలిగొండ మండల కాంగ్రెస్ అద్యక్షులు యుగేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రావు, బర్రె జహాంగీర్, శ్రీనివాస్‌గౌడ్, ఈరపాక నరసింహా, ప్రదీప్, పోటోళ్ల శ్యామ్‌గౌడ్, గడ్డం బాలక్రిష్ణ, పంజాల వెంకటేశంగౌడ్, చింతల లక్ష్మీనారాయణ శర్మ, తదితరులున్నారు.

# ఎన్నికల నియమ,నిబంధనలపై అవగాహన

చిట్యాలరూరల్, అక్టోబర్ 13, ప్రభాతవార్త

కేంద్ర ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికలు నిర్వహించేందుకు షెడ్యూల్ ప్రకటించడంతో ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందని, దీంతో ప్రతి ఒక్కరు ఎన్నికల నియమ, నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలని చిట్యాల ఎస్ఐ ఇరుగు రవి సూచించారు.చిట్యాల మండలంలోని చిన్నకాపర్తిలో ప్రజలు,యువత, నాయకులకు శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ప్రజలు స్వేచ్ఛావిత వాతావరణంలో ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో విద్వేషకర, రెచ్చగొట్టే, తప్పుడు పోస్టులు పెట్టవద్దని, అలా కాదని పోస్టులు పెడితే సంబందిత వ్యక్తులపై చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని, పీఎస్ చట్టంపై కౌన్సిలింగ్ ఇస్తామని పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా వాట్సప్, ఫేస్‌బుక్, ట్విట్టర్,ఇన్స్టాగ్రాం, టెలిగ్రామ్, యూట్యూబ్‌లో పోస్టులు చేసిన, షేర్ చేసినా తగిన చర్యలు తప్పవన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# యాదవ సంఘం బలోపేతమే లక్ష్యం మన్నెం వేణు

గరిడేపల్లి, అక్టోబర్ 13 ప్రభాతవార్త



హుజుర్‌నగర్ నియోజకవర్గ యాదవ రాజ్యాధికార సాధన సమితి (వైఆర్ఎస్ఎస్) ప్రధాన కార్యదర్శిగా గరిడేపల్లి మండలం పొనుగోడు గ్రామానికి చెందిన మన్నెం వేణు యాదవ్ ఎన్నికైనట్లు ఆసంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ శుక్రవారం ప్రకటించారు. ఈసందర్భంగా వేణు యాదవ్ మాట్లాడుతు యాదవ్ సంఘం బలోపేతానికి యాదవుల రాజ్యాధికారమే లక్ష్యం కృషి చేస్తానని తెలిపారు. తనని ఎంపిక చేసిన నాగార్జున యాదవ్‌కు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం అధ్యక్షులు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో గడ్డం నారాయణ, జక్కుల నరేందర్, ఎల్లావుల శివశంకర్, పగిడి వీర నాగరాజు, జంగిలి నవీన్, మనె ్నం నవీన్, కోడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుడు ప్రకటనలు పోస్టు చేస్తే కఠిన చర్యలు

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 13 పభాతవార్త



2023 సాధారణ ఎన్నికలు సమీపిస్తున్న వేళ సోషల్ మీడియా వాట్సప్, ఫేజ్‌బుక్, ట్వీటర్‌లల్లో పలు సామాజిక మాధ్యమాల ద్వారా వివిధ పార్టీలకు చెందిన వ్యక్తుల గురించి గానీ, పార్టీల గురించి గానీ రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు. తప్పుడు సమాచారం పోస్టులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

# ట్రినిటీ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

చౌటుప్పల్, అక్టోబర్ 13 పభాతవార్త



చౌటుప్పల్ ఆర్టీసి బస్టాండ్ సమీపంలో ట్రినిటీ పాఠశాల యాజమాన్యం ఆద్వర్యంలో ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలను శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. భారీ బతుకమ్మను తయారు చేసి ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వేడుకలకు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు–సంధ్య దంపతులు పాల్గొని ప్రారంభించగా వేడుకల్లో కౌన్సిలర్ అంతటి విజయలక్ష్మి బాలరాజు, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, ట్రినిటీ పాఠశాల డైరెక్టర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ మంజుల, గాందీ గ్లోబల్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్‌రెడ్డి, పోలోజు శ్రీలత, మన్నె శివరాణి తదితరులు పాల్గొన్నారు.

# తాళం వేసిన ఇంట్లో చోరీ

సంస్థాన్‌నారాయణపురం, అక్టోబర్ 13 పభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం శేరిగూడెం గ్రామానికి చెందిన దోసరి హజిత ఇంటికి తాళం వేసి పక్కనే ఉన్న వ్యసాయ పొలంలోకి వెళ్లింది. ఇంటి కిటికి వద్ద తాళం చెయ్యి ఉందని గమనించిన అదే గ్రామానికి చెందిన తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో తాళం తీసి ఇంట్లో ఉన్న బంగారం అపహారించుకెళ్లారు. హాజిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శ్రీనివాస్‌రెడ్డి నుంచి చోరీకి గురైన బంగారుంను స్వాదీనం చేసుకుని అతడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ రాఘవేందర్ తెలిపారు.

# డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీపై సమగ్ర విచారణ జరుపాలి

**జిల్లా కలెక్టర్‌కు మేజర్ పంచాయతీ సర్పంచ్ వినతి**

**తప్పు చేసిన వారికి శిక్షపడాల్సిందే**

*గంభీరావుపేట, ప్రభాతవార్త*

గంభీరావుపేట మండల కేంద్రంలో పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీపై అధికారుల చేత సమగ్ర విచారణ జరిపించాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు శుక్రవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపులో తప్పు చేసిన వారికి శిక్షపడాల్సిందేనన్నారు. ఎన్నికల కోడు వస్తే నిరుపేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల కేటాయింపు ఆలస్యం జరిగి లాభం జరుగదమోనని కొన్ని పొరపాట్లు జరిగితే జరిగి ఉండవచ్చునన్నారు. మూడు రోజుల క్రితం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లలో అనర్హులు వెళ్లి అక్రమంగా ఉంటున్నారని విన్నవించడం జరుగుతుందన్నారు. ఇటీవల పంపిణీ చేసిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కొంత మంది అనర్హులకు కేటాయించారని వస్తున్న ఫిర్యాదుల మేరకు అడీషనల్ కలెక్టర్ లేదా, ఆర్డీవో స్థాయి అధికారులతో విచారణ జరిపి అనర్హులను తొలగించి, అర్హులకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు పంపిన వినతిపత్రంలో కోరారు. మంత్రి కెటిఆర్ నియోజకవర్గంలో ఏ తప్పు జరుగలేదని జిల్లా యంత్రాంగం నివృతి చే యా ల న్నారు. అభివృద్ధి ఓర్వలేని కొంత మంది ఆరోపణలు చే స్తున్నారని మండిపడ్డారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల పంపిణీలో పూర్తిస్థాయి



విచారణ జరుగాల్సిన అవసరముందన్నారు. ఇండ్ల కేటాయింపులో ఎవ్వరైన ప్రత్యక్షంగా లేదా, పరోక్షంగా అవకతవకలకు పాల్పడినట్లయితే ఏ స్థాయి వ్యక్తయిన నాతో సహా విచారణ జరిపి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు. పూర్తిస్థాయి విచారణ జరిపి అర్హులైన నిరుపేదలకు ఇండ్లు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు పంపిన వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి**

**చల్మెడ లక్ష్మీనర్సింహ రావు**

*వేములవాడ, ప్రభాతవార్త.*

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో గ్రామానికి గ్రామానికి మధ్య, బూత్ బూత్‌కి మధ్య పోటీ ఉంటుందే తప్ప, బిఆర్ఎస్ పార్టీకి, ఇతర పార్టీలతో ఎలాంటి పోటీ లేదని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహ రావు స్పష్టం చేశారు. శుక్రవారం వేములవాడ పట్టణంలోని చల్మెడ నివాసంలో కోనరావుపేట మండలం ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల సభ్యులతో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అధ్యక్షతన ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహా రావు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రం ఇప్పటికే ఎంతో అభివృద్ధి చెందిందని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెంది బంగారు తెలంగాణాగా మారాలంటే మూడోసారి సిఎం కెసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. సిఎం కెసిఆర్ మంత్రి కెటిఆర్ సహకారంతో ఇప్పటికే



కోనరావుపేట మండలంలోని చాలా సమస్యలు పరిష్కరించడం జరిగిందని, ఈ మధ్యే సుద్దాల మంగళ్లపల్లి రోడ్డు నిర్మాణం కోసం వారం రోజుల్లోనే రూ.కోటి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, మల్కపేట రిజర్వాయర్‌తో 3టిఎంసిల నీళ్ల తీసుకు వచ్చి, కోనరావుపేట మండలాన్ని త్వరలోనే సస్యశ్యామలం చేయడం జరుగుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజలకు సంక్షేమ ఫలాలు సకాలంలో అందుతాయని, మిగతా పార్టీలవి కళ్ళబొల్లి మాటలు, గ్యారెంటీ, వారెంటీ లేని పథకాలని ఎద్దేవ చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మల్కపేట బిడ్డగా, సేవ చేయాలనే లక్ష్యంతో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మీ ముందుకు వ స్తున్నానని, ఒక్కసారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే, సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల సహకారంతో మూడేళ్లలోపు కోనరావుపేట మండలంలోని అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపిపి చంద్రయ్య గౌడ్, వైస్‌ఎంపిపి సుమలత శ్రీనివాస్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు గోపు పర్శ రాములు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు, కుల సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీగా ఎమ్మెల్సీ ఎల్.రమణ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ ఎమ్మెల్సీ ఎల్.రమణ జగిత్యాల నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా బిఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో జగిత్యాల నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎల్.రమణ,ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,జెడ్పి చైర్మన్ దావ వసంతసురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నిరంతరం శ్రమించి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకుపోవాలని,ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు.

# మృతుల కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణానికి చెందిన శ్రీరామ్ డ్రెస్సెస్ యజమాని తోపుడునురి రమేష్ తండ్రి సత్తయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట కౌన్సిలర్‌లు పిట్ట ధర్మరాజు,కప్పల శ్రీకాంత్,యూత్ అధ్యక్షులు గిరి,జనగణమన గంగాధర్,నీలగిరి రాజేంధర్,తదితరులు ఉన్నారు.కాసారపు సత్తన్నగౌడ్,తిరుపతిగౌడ్‌ల తల్లి కాసారపు సత్తమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు కొలగాని సత్యం,కొలగాని లచ్చన్న,కొలగాని రాజు,నరేష్,వెంకటి,మల్లేష్,శ్రీనివాస్,కొలగాని మధు,తదితరులు ఉన్నారు.

ధర్మపురి వార్త

# జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా బైరి రవి నియామకం

*ఓదెల, ప్రభాత వార్త:*



ఓదెల మండలంలోని కొలనూర్ గ్రామానికి చెందిన బైరి రవి ని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా మాజీ ఎమ్మెల్యే టిపిసిసి ఉపాధ్యక్షులు చింతకుంట విజయ రమణరావు నియమించారు. ఈ సందర్భంగా బైరి రవి మాట్లాడుతూ.... జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నన్ను నియమించిన విజయ రమణారావుకు హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# ముత్తారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొలిపాక శంకర్

*ముత్తారం, ప్రభాతవార్త.*

ముత్తారం మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా కొలిపాక శంకర్‌ను నియమిస్తూ ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లి గ్రామానికి చెందిన కొలిపాక శంకర్ గత 30 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనకు ఈ పదవీని అప్పగించినట్లు తెలిపారు. తనను నియమించినందుకు ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు, మాజీ జడ్పీటిసి చొప్పరి సదానందం, మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దెల రాజయ్య, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బియ్యాని శివకుమార్, బిసి సెల్ మండల అధ్యక్షులు అల్లం కుమారస్వామి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గాదం శ్రీనివాస్, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా, నాయకులు ఇటిక్యాల రమేష్, వేల్పుల సురయ్య తదితరులున్నారు.

# చెట్ల రమణను పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



జగిత్యాల బిఆర్ఎస్ నాయకులు చెట్ల రమణ జ్వరంతో జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించి,అర్పపల్లి నాయకులు కొండ ప్రభాకర్ తమ్ముడు కొండ మురళి అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఉండగా వారిని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట నాయకులు రవీంధర్‌రెడ్డి,వంశీ,కూతురు రాజేష్,శెట్టి శ్రీనివాస్,సుమన్‌రావు,పూసల పుల్లయ్య,తదితరులు ఉన్నారు.

# బహుజనులకు అండగా నిలుస్తున్న కాంగ్రెస్ పార్టీ

## పేద వారికి పెద్ద కొడుకుగా ఉన్న శ్రీధర్‌బాబు

మంథని - ప్రభాతవార్త



బహుజనులకు అండగా నిలుస్తు వారికి అన్నివిధాలుగా అదుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని మంథని నియోజకవర్గంలోని పేదవారికి రైతులకు పెద్దకొడుకుగా ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు ముందుండి పనిచేస్తున్నాడని జిల్లా కాంగ్రెస్ బిసిసెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. శుక్రవారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బడుగు బలహీన వర్గాల వారికి కాం గ్రెస్ పార్టీ జెండా ధైర్యాన్ని ఇస్తుందని ప్రస్తుత దొరల పాలనను అంతమొందించి ఇందిరమ్మ పాలనను తీసుకవచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. తెలంగాణ రా ష్ట్ర సాధనకోసం 1200 మంది విద్యార్థుల బలిదానాన్ని చూసి చలించిపోయిన సోనియమ్మ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెష్ పార్టీని ఆదరించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరిపైన ఉందన్నారు. కెసిఆర్ పాలన నియంతను మరిపించేలా ఉందన్నారు. బిఆర్ఎస్ పార్టీ దళితబంధు, బిసి బంధు, మైనార్టీ బందు, గృహాలక్ష్మి పథకాలను ప్రజలను మోసం చేయానికి ప్రయత్నిస్తున్నాడని ప్రజలు బిఆర్ఎస్ పార్టీని నమ్మే స్థితిలో లేరన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం వారి ఆస్థులు అమ్ముకుని కోచింగ్‌లు తీసుకుంటే పరీక్షలు నిర్వహించే స్థితిలో బిఆర్ఎస్ ప్రభుత్వం లేదన్నారు. రాష్ట్రంలో బహుజనునలు వారి కులవృత్తుల పేరుతో మోససం చేయటానికి బిఆర్ఎస్ ప్రభుత్వం చూస్తుదన్నారు. మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా శ్రీధర్‌బాబు తిరిగి అత్యధిక మోజార్టీతో గెలిపించుకోవటానికి బహుజనులు సిద్దంగా ఉన్నారని ఆయన అన్నారు. మంథని నియోజకవర ్గంలో శ్రీదర్‌బాబుకు అండగా బహుజనులు,బడుగు బలహీన వర్గాల వారు ముందుకు వస్తున్నారని ఆయన అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కుట్రలను తిప్పికొట్టేవిధంగా ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషిచేయాలన్నారు. ఈ సమావేశంలో మంథని మండల బిసిసెల్ అద్యక్షుడు అయిలి శ్రీనివాస్, జిల్లా ప్రదానకార్యదర్శి గోటికార్ కిషన్, జిల్లా నాయకులు మాడిచి రవితేజగౌడ్, అల్లం కుమార స్వామి, బండారి సందానందం, భండారి వరప్రసాద్, నాగుల రాజయ్య, ఊరగొండ గణేష్, గడ్డం రాజుగౌడ్, కోరబోయిన కృష్ణవంశీ, తాళ్లపల్లి సత్యనారాయణ, ఎండి పాహెబ్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిక్షేశ్వరాలయంలో మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం

మంథని - ప్రభాతవార్త



మంథని పట్టణంలోని శ్రీబిక్షేశ్వరాలయంలో శుక్రవారం మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాన్ని వేదపండితులు ఘనంగా నిర్వహించారు. శైవక్షేత్రంగా ప్రసిద్ది గాంచిన మంథని పట్టణంలో 5 ప్రధాన శివాలయాలు శ్రీ ఓంకారేశ్వర స్వామి, శ్రీ బిక్షేశ్వరస్వామి, శ్రీ గౌతమేశ్వరస్వామి, శ్రీ శిలేశ్వర- సిద్దేశ్వర స్వామి దేవాలయాలు ఉనా ్నయి. కాగా ప్రతినెల అమావాస్యకు ముందు వచ్చే మాస శివరాత్రిని పురస్కరించుకుని బిక్షేశ్వరస్వామి దేవాలయంలో ఈ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. దక్షణ భారతదేశంలో పశ్చిమ ముఖద్వారం కల్గిన ఏకైక శివాలయంగా ఈ దేవాలయానినకి పేరుంది, ఈ కార్యక్రమం లోక కళ్యాణం కోసం నిర్వహించినట్లు వేదపండితులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓజ్జల గణేష్‌శర్మ, నల్లగొండ వెంకన్న శర్మ, శ్రీరాంభట్ల ఆదిత్య శర్మ, రంగి రాజన్న శర్మ, పల్లి సంజీవ్‌శర్మ, మహావాది విజయ్‌కుమార్ శర్మ, హరిశర్మ, త్రయంబక్‌శర్మ, సృజన్‌శర్మ, శ్రీకాంత్‌శర్మ, అభిరాం శర ్మ, రామ్‌చరణ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్యదర్శులతో ఎంపిడివో సమీక్షా సమావేశం

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలోని గ్రామాల్లో ఏలాంటి ప్లెక్సీలు ఏర్పాటు చేయకుండా గ్రామపంచాయితీ కార్యదర్శులు జాగ్రత్తవహించాలని ఇంఛార్జీ ఎంపిడివో శేషయ్యసూరి అన్నారు. శుక్రవారం మండల పరిషత్తు కార్యాలయంలో ఆయన పంచాయతీ కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం నడుచుకోవాలని బతుకమ్మ పండుగ సందర్భంగా ఆయా గ్రామాల్లో తగు చర్యలు తీసుకోవాలని శానిటేషన్ పనులు సక్రమంగా నిర్వహించాలన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు మారుతి, నరేష్, రమణ హరీష్, రేణుక, ఆనందచారి, రాజ్యలక్ష్మి,ప్రశాంత్, వికాస్‌కుమార్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాయంలో హుండీ చోరీ

కమాన్‌పూర్ - ప్రభాతవార్త



కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో శ్రీ భక్తాంజనేయస్వామి దేవా లయ ంలో హుండీని గురువారం రాత్రి గుర్తుతెలియని దుండగులు ఎత్తు ె ళ్లారు. దేవాలయం నుండి ఎత్తుకెళ్లిన హుండీని పక్కనే పంటపోలాల్లో హుండీని పడేసి వెళ్లిపోయారు. కాగ గత కొద్ది నెలల ముందు పెద్దమ్మగుడిలో కూడ దొంగలు హుండీని ఎత్తుకెళ్లారని గ్రామస్థులు తెలిపారు. ఈ విషయంలో పోలీసులు చొరవ చూపి దొంగలను పట్టుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# పేరుకే మంత్రి కెటిఆర్ దత్తత గ్రామం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

మంత్రి కెటిఆర్ దత్తత తీసుకున్న గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామం ఐదు సంవత్సరాలుగా పేరుకే దత్తత గ్రామమని జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి ఆరోపించారు. గ్రామానికి చెందిన 50 మహిళలు, యువకులు ఆయన సమక్షంలో బీజేపీ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐదేళ్లలో మంత్రి దత్తత తీసుకున్న గ్రామంలో దళిత, బీసీ బంధులేదని, గృహలక్ష్మి పథకం అమలుకాలేదని, మిషన్ భగిరధ నీళ్లు రావని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం నిధుల ద్వారా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, డంపింగ్ యార్డ్, స్మశానవాటిక, చెత్త ట్రాక్టర్ లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధి ప్రధాని నరేంద్ర మోడీతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గంట అశోక్, జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ, నాయకులు పత్తి స్వామి, పరుషగౌడ్, తిరుపతిరెడ్డి, మహేష్‌యాదవ్, అరవింద్‌గౌడ్, రమేష్, విగ్నేష్, మల్లేష్‌యాదవ్, బాలరాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# సిద్దార్థ విద్యానికేతన్ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం సారంపల్లి గ్రామంలోని సిద్ధార్థ విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ ఎర్రవెల్లి రాజనర్సు ఆధ్వర్యంలో ముందస్తు బతుకమ్మ వేడుకలను విద్యార్థులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు రకాల పూలతో బతుకమ్మలను అందంగా తీరొక్క పూలతో పేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణం కూల్చివేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



11వ డివిజన్ కృష్ణ నగర్‌లో తాగునీటి పైప్‌లైన్‌పై అక్రమంగా నిర్మించిన గోడను రామగుండం నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శుక్రవారం కూల్చివేశారు. పైప్ ఇంక్లయిన్ రోడ్డులో అక్రమ నిర్మాణం జరుగుతున్న విషయంపై నగర పాలక సంస్థకు ఫిర్యాదు రావడంతో కమీషనర్ ఆదేవాల మేరకు కూల్చివేసినట్లు నగర పాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగం అధికారి తిరుపతమ్మ, జూనియర్ అసిస్టెంట్ శంకర్ తెలిపారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిఎస్ఎన్‌పిడిసిఎల్ అసిస్టెంట్ ఇంజనీర్ హనుమదాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు ముత్తారం, లక్కారం, అడవీ శ్రీరాంపూర్, ఖమ్మంపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ అంతరాయం ఏర్పడుతుందని, విద్యుత్ ఉప కేంద్రాల మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఆయన తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# ముత్తారం యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా బోడ రత్నాకర్

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా బోడ రత్నాకర్ నియమితులయ్యారు. ముత్తారం మండలం పారుపల్లి గ్రామానికి చెందిన రత్నాకర్ కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, పార్టీ బలోపేతానికి చేస్తున్న కృషిని గుర్తించి ఆయనకు ముత్తారం యువజన మండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్ నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. ఈ మేరకు గురువారం రాత్రి ఎఐసిసి కార్యదర్శి, మాజీ మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు చేతుల మీదుగా బోడ రత్నాకర్‌కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తన నియామకానికి సహకరించిన మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, సర్పంచ్ తూటి రజిత రఫీకి, నియమించిన ముత్తారం యువజన ండల అధ్యక్షుడు బియ్యాని శివ కుమార్‌కు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# పునాదుల్లోనే పగుళ్లు

మొదటి పేజీ తురువాయి..





**కోనరావుపేట,ప్రభాతవార్త:** ప్రజలకు పూర్తి స్థాయి సేవలందించేందుకు నిత్యం ఉపయోగపడే గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలోనే నాణ్యత లోపంతో పనులు సాగుతున్నాయి. చిరాకలం మన్నికగా ఉండాల్సిన పంచాయతీ భవనం నిర్మాణం కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నిర్మాణం పనులు చేపట్టుతున్నారు. దీంతో భవన నిర్మాణం పునదాల్లోనే పగుళ్లు ఏర్పడుతున్నాయి. రూ. లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టాల్సిన భవన నిర్మాణం అధికారులు అలసత్వం, కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు సాగుతున్నాయి. కోనరావుపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పూర్తిగా లోపించాయి. మంత్రి కేటీఆర్ ప్రత్యేక నిధులు రూ.50 లక్షల నిధులతో మోడల్ గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో పాత గ్రామ పంచాయతీ అవరణలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం చేపట్టారు. కాగా అట్టి నిర్మాణంలో సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో పునాదులో స్థాయిలో పనుల్లోనే పగుళ్లు ఏర్పడ్డాయి. నాసికరం పనులు చేపట్టడంతో పిల్లర్ల మీద సిమెంట్ పోయి, కంకర తేలుతోంది. లక్షల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న పనులను సంబంధిత ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్సంటేజీల కోసమే పనులు జరుగుతున్న ప్రదేశం పైపు అధికారులు కన్నెత్తి చూడడంలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అందుకే సదరు కాంట్రాక్టర్ నిర్మాణం పనులు ఇష్టారాజ్యంగా చేపడుతున్నాడనీ, పనుల నాణ్యతతో చేపట్టాలని స్థానికులు కాంట్రాక్టర్ దృష్టికి తీసుకవెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, గ్రామ పంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించి, చాలా కాలం మన్నికగా ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## దసరా శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబైన శ్రీవేంకటేశ్వరాలయం



**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలోని అతిపురాతనమైన ఆలయం శ్రీవేంకటేశ్వరాలయం దసరా శరన్నవరాత్రోత్సవాలకు ముస్తాబైంది. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఆలయంలో అన్ని ఏర్పాట్లతో పాటూ ఆలయానికి విద్యుత్ దీపాలంకరణతో ముస్తాబు చేశారు. ఆలయంలో స్వామివారు ఈ నెల 15న సూర్యప్రభవాహనం, 16న చంద్రప్రభ వాహనం, 17న గజవాహనం, 18న శేషవాహనం, 19న సింహవాహనం, 20న గరుడ వాహనం, 21న పొన్నచెట్టు వాహనం, 22న ఆంజనేయ వాహనం, 23న అశ్వవాహనంలో స్వామి వారు పుర వీధుల గుండా ఊరేగనున్నట్లు ఆలయ అర్చకులు బీర్నంది నరసింహామూర్తి, ఆలయ ఈఓ తెలిపారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నారు.

## పేదల వైద్యుడు రెనే హాస్పిటల్ చైర్మన్

- మంత్రి గంగుల కమలాకర్





**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** కరీంనగర్‌లోని ప్రముఖ ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, రెనే హాస్పిటల్ అధినేత డాక్టర్ బంగారి స్వామి మానవ్వతం కలిగిన మనసున్న పేదల వైద్యుడిగా మంచి పేరు ప్రఖ్యాతులు పొందారని రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శుక్రవారం రెనే ఆసుపత్రిలో తన తల్లి పేరుపై శ్రీ లక్ష్మి మహేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 10 మందికి ఉచిత మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సలను చేసి వారిని డిశ్చార్జ్ కొరకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. ప్రతి ఏట వారి తల్లి బంగారి లక్ష్మి జ్ఞాపకార్థం నిర్వహించే 10 కీళ్ల మార్పిడి ఆపరేషన్లతో పేదల వైద్యుడుగా కొలవడుతున్నారని అన్నారు. తల్లి దీవెన మహాబలమైందని, మనం చేసే ప్రతి పనిలో తన తల్లి ఆశీస్సులు ఉంటాయని అన్నారు. ఉచిత ఆపరేషన్లు పొందిన 10 మందికి రవాణా ఖర్చులు, పండ్లు, ఔషధాలు, డిస్చార్జ్ షీట్స్‌ను మంత్రి చేదుల మీదుగా అందజేశారు. అనంతరం డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ.. 10 ఉచిత ఆపరేషన్లకు సుమారు రూ.22లక్షల ఖర్చు అవుతుందని, తన తల్లి ప్రేరణతో చదివి ఎదిగిన తాను పేదలకు కీలు మార్పిడి ఆపరేషన్లు ప్రతి ఏట ఉచితంగా చేస్తున్నందుకు సంతోషిస్తున్నానని, ఈ మహోన్నత కార్యక్రమంలో తన జీవిత భాగస్వామి అయిన డాక్టర్ బంగారి రజనీ ప్రియదర్శిని సహకారం ఎంతో ఉందని అనానరు. ఈ శిబిరం విజయవంతం కావడానికి కృషి చేసిన వైద్య బృందానికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ వై.సునీల్‌రావు, లైబ్రరీ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, కరీంనగర్ డిప్యూటీ మేయర్ చల్లా హరిశంకర్, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, కార్పొరేటర్ మేచినేని వనజా అశోక్‌రావు, లయన్ కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్‌రెడ్డి, హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రవీంద్రా చారి, డాక్టర్ మునీష్, డాక్టర్ నిఖిల్ లక్ష్మణ్, డాక్టర్ దామోదర్‌రెడ్డి, డాక్టర్ దినకర్, డాక్టర్ దీక్షిత్ బొజ్జా, డాక్టర్ యోగేందర్, మేకల ఆరవింద్‌బాబు, హాస్పిటల్ సిబ్బంది, నగర పౌరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమం కోసం కృషిచేసేది బిజెపి ప్రభుత్వమే

- కృతజ్ఞత సభలో ఎంపి అర్వింద్ ధర్మపురి



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** రైతుల సంక్షేమం కోసం కృషి చేసేది ఒక్క బిజెపి ప్రభుత్వమేనని ఎంపి అరి ్వంద్ ధర్మపురి తెలిపారు. శుక్రవారం పట్టణంలోని వెంకట్ గార్డెన్స్‌లో పసుపు రైతుల కృతజ్ఞత సభ ఘనంగా జరిగింది. కాగా ఇట్టి కార్యక్రమానికి సభ అధ్యక్షుడిగా బిజెపి జిల్లా అధ్యక్షుడు మొరంపల్లి సత్యనారాయణ వ్యవహరించగా జాతీయ బిసి కమీషన్ సభ్యుడు తల్లోజి ఆచారి, బిజెపి రాష్ట్ర కార్యదర్శి పల్లె గంగారెడ్డి, ఎంపి అర్వింద్ ధర్మపురిలు పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో రైతులు అత్యధికంగా పాల్గొనగా ఎంపి అర్వింద్ ధర్మపురి పసుపుబోర్డు ప్రకటించిన ప్రధానమంత్రి నరేంద్రమోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఎంపి అర్వింద్ ధర్మపురి మాట్లాడుతూ పసుపు రైతులు మహారాష్ట్ర తెలంగాణలో మన నిజామాబాద్, జగిత్యాల ప్రాంత రైతులు ఎక్కువగా లబ్ది పొందుతారాని ఇందుకు కారణమైన ప్రధాని మోడీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఎంతో పోరాటాలు చేసిన రైతులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. నిజామాబాద్ సెగ్మెంట్‌లో ఏడు నియోజకవర్గాలలో బిజెపి జెండా ఎగురవేయాలని ప్రతి బిజెపి కార్యకర్త సైనికులుగా ఉండి బిజెపి గెలుపుకు కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. చెరుకు రైతులు తనతో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించేలా కృషి చేయాలని అడిగారాని...తప్పకుండా రాబోయే కాలంలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటుకు కృషి చేసి బిజెపి గెలిపిస్తే తప్పకుండా షుగర్ ఫ్యాక్టరీ పున:ప్రారంభంకు తాను కృషి చేస్తానని తెలిపారు. గత ఎన్నికల్లో ప్రస్తుత ఎమ్మెల్యే తాను గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీని గెలిపిస్తానని లేకుంటే ఫ్యాక్టరీ గేటుకు ఉరి వేసుకుంటానని హామీ ఇచ్చాడాని ఇప్పుడు ఏమంటారో రైతులకు సమాధానం తెలపాలని సవాల్ విసిరారు. పోరాడి గెలుచుకున్న తెలంగాణ రాష్ట్రంలో రైతులకు ఏం సంక్షేమం జరగలేదని రైతుల ప్రభుత్వం ఒక్క బిజెపి ప్రభుత్వమేనని రాబోయే ఎన్నికల్లో ఖచ్చితంగా బిజెపి అత్యధిక మెజార్టీతో గెలిచి అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, పల్లె గంగారెడ్డి, సురభి నవీన్, సాంబారి ప్రభాకర్, జెఎన్‌వెంకట్, బోగ శ్రావణి, శీలం వేణు, సూర్య నారాయణ, మల్లిఖార్జునరెడి ్డ, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, భూమన్న, గుంటుక సదాశివ్, దోనికెల నవీన్, సుంకెట విజయ్, రఘు, శ్రీకాంత్, అనిల్, గౌతమ్, ఆనంద్, క్రాంతి, విజయ్, మర్రి పోచయ్య, తదితరులు పాల్గొన్నారు.

**పసుపు కొమ్ముపై ఎంపి అర్వింద్ చిత్రం...** జగిత్యాల పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు, గిన్నిస్ బుక్ రికార్డు గ్రహీత గుర్రం దయాకర్ ఎంపి అర్వింద్‌పై తన అభిమానాన్ని చాటుతూ పసుపు కొమ్ముపై ఎంపి అర్వింద్ చిత్రాన్ని రూపొందించాడు. ఇట్టి అర్వింద్ చిత్రం రూపొందించిన పసుపు కొమ్మును మెట్‌పల్లిలో నిర్వహించిన పసుపు రైతుల కృతజ్ఞత సభలో పాల్గొన్న ఎంపి అరి ్వంద్‌కు కళాకారుడు దయాకర్ బహుకరించారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

- ప్రతీ విద్యార్థిని చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ - నర్మాలలో 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** క్రీడలు మానసిన ఉల్లాసానికి దోహదం చేస్తాయని ప్రతీ విద్యార్థిని చదువుతో పాటు క్రీడలలో రాణించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. శుక్రవారం గంభీరావుపేట మండలం నర్మాల సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహించ తలపెట్టిన 9వ జోనల్ స్థాయి క్రీడా పోటీలకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. జ్యోతిప్రజ్వలన చేసి ప్రముఖుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. క్రీడాకారుల మార్చ్‌పాస్ట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు అంతే ముఖ్యమన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయన్నారు. క్రీడలలో ఓడిపోయినంత





మాత్రాన కుంగిపోకూడదని, మళ్లీ గెలుపు కోసం ప్రయత్నించాలని కోరారు. క్రీడలకున్న ప్రముఖ్యతను వివరిస్తూ క్రీడాకారులను చైతన్య పరిచారు. క్రీడా విజేతలకు మెడల్స్ అందచేశారు. క్రీడా పోటీలలో మూడు జిల్లాలలోని 13 పాఠశాలల నుండి 1105 విద్యార్థులు క్రీడా పోటీలలో పాల్గొనున్నారు. నాల్గు రోజుల పాటు క్రీడా పోటీలు జరుగనున్నాయి. ఈ నెల 16న పోటీలు ముగియనున్నాయి. కార్యక్రమంలో టీఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ డిప్యూటీ సెక్రటరీ డి. శ్రీనివాస్, ఉప కార్యదర్శి శ్రీనివాస్, డీసీఓ జాక్విలిన్, ఆర్‌సీఓ మేరీ యేసుపాదం, పాఠశాల ప్రన్సిపాల్ నిర్మలతో పాటు పలువురు ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.